VISALAANDHRA Phone 5301 ఉదయం Regd. No. H 203

విశాలాంధ్ర

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	రు. 12-75
నెలకు	రు. 3-75	రు. 4-25

702698

సంపుటి 17, సంచిక 305] విజయవాడ 17-2-1968 శనివారం [6 పేజీలు 12 పై

రామ్‌బీర్ కంపనీ దర్బార్ RAMBIR COMPANY, BOMBAY

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింపచేయును

దర్బార్ కాటుక

ఉత్పత్తిదారులు: రాంబీర్ & కో., బొంబాయి - 4.

దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

పాట్నాలో అరుణపతాకతో అపూర్వ జైత్రయాత్ర

భారత కమ్యూనిస్టుపార్టీ 8వ మహాసభ సందర్భంలో చరిత్రాత్మక ప్రదర్శన

యావత్తు నగరాన్ని ఉర్రూతలూగిస్తూ నాల్గుమైళ్ళ పొడవున సాగిన ప్రజా వాహిని

కార్యానంద నగర్ (పాట్నా), ఫిబ్రవరి 15

భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ ముగింపు సందర్భంగా నేడు పాట్నాలో అపూర్వమైన అరుణ పతాక జైత్రయాత్ర జరిగింది. దినదిన ప్రవర్ధమానమై సర్వతోముఖంగా పురోగమిస్తున్న భారత కమ్యూనిస్టుపార్టీ బలానికి, వైఖరికి చక్కని ప్రతీకగా సాగిన యీ పూర్వరంగపు గాంధీ మైదాన్ నుండి నాయగుమైళ్ళపొడవున, నేత్రానందంగా నడిచింది ఇంత బ్రహ్మాండమైన ప్రదర్శన ఇటీవలి సంవత్సరాలలో బీహార్ చరిత్రలో ఎన్నడూ జరిగి వుండలేదు.

సోవియట్ ప్రతినిధివర్గనాయకుని వసంగానికి హర్షధ్వానాలు చేస్తున్న ఆర్యక్షవర్గ సభ్యులు

సోవియట్ ప్రతినిధివర్గం బహూకరించిన అంతరిక్షయానచిహ్నం కూడా చూడవచ్చు.

ఆర్యక్షవర్గ సభ్యులు: కామ్రేడ్స్ రంజాన్, డాంగే, సత్యపాల్ డాంగ్, పార్వతీ కృష్ణన్, రాజబహదూర్ గౌడ్, ఇంద్రదీప్ సిన్హా.

సోవియట్ ప్రతినిధివర్గనాయకుణ్ణి ఆంధ్ర ప్రతినిధుల సమావేశానికి ఆహ్వానిస్తున్న శ్రీ రాజశేఖరరెడ్డి.

అడుగడుగునా ఒడలు పులకరించే ఈ ఊరేగింపునకు అగ్రభాగాన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కండా రాజేశ్వరరావు, శ్రీ టూపీడ్‌గుప్తా, శ్రీ మోహన్ సింగ్‌జోష్, శ్రీ రామావతార్‌శాస్త్రి, శ్రీ సుధీర్ ముఖర్జీ, శ్రీ ఇంద్రదీప్‌సిన్హా, శ్రీ చంద్రశేఖర్ సిన్హా ప్రభృతులు నడిచారు. వరుసగా 8 నుండి 10 మంది చొప్పున ప్రదర్శనలో నడిచారు.

"ఇన్‌క్విలాబ్ జిందాబాద్! లాల్ జెండా జిందాబాద్, మార్క్సిజమ్ లెనినిజమ్ జిందాబాద్, "కామ్రేడ్ డాంగే జిందాబాద్" అన్న నినాదాలతో పాట్నా వీధులు మార్మోగిపోయాయి.

మహాసభకు హాజరైన అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ తమ రాష్ట్రాల ఎర్రజెండాను ముందు ధరించి పూరేగింపుల పాల్గొన్నారు.

బీహార్‌లోని 17 జిల్లాలు, అనేక సబ్ డివిజన్లు, తాలూకాల ప్రతినిధులు వరుసగా తమ జెండాలతో ముందు నడిచారు.

అరుణ పతాకాలు ధరించిన ప్రదర్శనలు బీహార్‌లో ఐక్య సంఘటన ప్రతినిధుల్ని కూల్చదోసిన తరువాత శ్రీ మండల్ నాయకత్వాన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ నినాదాలిచ్చారు. "బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మండల్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. సాహేబ్‌ఏజంటు" అని నినాదాలిచ్చారు.

పార్టీ ఏరాయింపు దారులు యేర్పాటు చేసిన ప్రదర్శనాన్ని కొనసాగనీయబోమని శపథం చేశారు.

"జబ్‌తక్ ఇన్‌సాన్ భూకా రహేగా, తబ్‌తక్ దర్తీపర్ తుఫాన్ రహేగా" మానవుడు ఆకలితో వున్నంత కాలం భూమిపై తుఫాన్ విస్తూనే వుంటుంది.) లాల్‌బిల్లా పర్ లాల్ నిషాన్, మాంగ్ రహా హైహిందుస్తాన్, (ఎర్రకోటపై ఎర్రజెండాను ఎగురవేయాలని భారత్ కాంక్షించుతున్నది) "అజాదీకా దూసానాం ఏ యత్నాం వియత్నాం" (స్వాతంత్ర్యానికి మరో పేరు వియత్నాం)" కమానేవాలా రాయేగా, లూట్నేవాలా జాయేగా" (సంపాదన పడుతి దుక్కి దోచుకొనేవాడు సర్వనాశనం కాకతప్పదు). జోహంపేటన్ రాయేగా దూరా దూరా హో జాయెగా (మరో తలపడినవాడు మొదలుకొని మృత సముద్రం వరకూగల జోర్డాన్‌లోయ ప్రాంతం గుడారాలు ధ్వంసమైపోతాడు.)

సాయంత్రం సారంభమైన పూరేగింపు నాలుగు గంటలపాటు సాగి తిరిగి గాంధీ మైదాన్‌కు చేరుకొన్నది.

జోర్డాన్ చే 6 ఇజ్రాయిల్ విమానాల కూల్చివేత

ఉభయ దేశాలమధ్య తీవ్ర సంఘర్షణ

అమ్మాన్, ఫిబ్రవరి 16

జోర్డాన్ ఉత్తర ప్రాంతంలో ఇజ్రాయిల్ బలగాలకు జోర్డాన్ బలగాలకూ మధ్య నిన్న జరిగిన సంఘర్షణలో జోర్డాన్ బలగాలు ఆరు ఇజ్రాయిల్ యుద్ధ విమానాలను కూల్చివేశాయని జోర్డాన్ నిన్న ప్రకటించింది.

జోర్డాన్ విమాన విధ్వంసక పీరంగుండ కాల్పులకు గురై ఆరు ఇజ్రాయిల్ యుద్ధవిమానాలు మంటలు కక్కుతూ కూలిపోవడం కనిపించిందని జోర్డాన్ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

జోర్డాన్‌లోని ఉత్తర ప్రాంతంలో జోర్డాన్ స్థావరాలపై ఇజ్రాయిల్ సైనిక బలగాలు పీరంగుండలతోనూ, టాంకులతో కాల్పులు ప్రారంభించాయని అమ్మాన్‌లో అన్నారన్నారు.

దీనికి ప్రతిగా జోర్డాన్ బలగాలు ఎదురు కాల్పులు సాగించాయి.

ఇజ్రాయిల్-జోర్డాన్ బలగాల మధ్య భారీ సంఘర్షణ పరిణామంగా గెలిలీ సముద్రం వద్ద జరిగింది.

అరబ్ సైనికదళాన్ని యూదు సైనికుల శస్త్రాస్త్రసంపత్తి మాటు పెట్టి చుట్టుముట్టినపుడు ఉత్తర ప్రాంతంలో పొడవున గల ఈ రంగం పొడవునా జోర్డాన్ ఇజ్రాయిల్ సైనికుల మధ్య సంఘర్షణ ఎడతెరపి సాగిందని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి మోషేదయన్ చెప్పారు. ఇజ్రాయిల్ బలగాలు సాగించిన శక్తివంతమైన దాడి జోర్డాన్ సైనికులను బుద్ధి చెప్పాలని అయన అన్నారు.

ఒక అరబ్ గ్రామంపై ఇజ్రాయిల్ సైనికులు టాంకులతోనూ, మరి తుపాకులతోను కాల్పులు ప్రారంభించిన పరిణామంగా ఈ పోరాటం సాగిందని జోర్డాన్ ప్రకటించింది.

జోర్డాన్‌లోని అత్యధిక ప్రాంతాల్ని ఇజ్రాయిల్ బలగాలు దాటివేసి, అగ్నివర్షం కురిపించి ధ్వంసం చేస్తున్నాయని అమ్మాన్‌లోని సైనిక ప్రతినిధి చెప్పారు.

అరబ్ కాంగ్రెస్ శిబిరాలపైకి ఇజ్రాయిల్ సైనికులు అగ్నివర్షం కురిపించారని అమ్మాన్ రేడియో వ్యాఖ్యాత ప్రకటించాడు.

ఈపోరాటం అనంతరం భారత కాలమాన ప్రకారం నిన్నటి తెల్లవారుజామున 3.30 గంటలకు తిరిగి పోరాటపరమాణ అమలుజరపబడింది.

వీత్నామ్ పోరాట శక్తి అపారంగా పెరుగుదల

సోవియటు ఆయుధ సరఫరాలే కారణమని అమెరికా పిలాపం

వాషింగ్టన్, ఫిబ్రవరి 16

వియత్నాంలో విముక్తి సంఘటనబలగాల పోరాటశక్తి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూవుందనీ, అమెరికా వియత్నాంలో దీర్ఘకాలిక రక్తపాతా కిసిద్ధంకావడమో లేదా, గుట్టుచప్పుడుగాకుండా ఉపసంహరించుకోవడమో చేయాల్సి వుంటుందని అమెరికా సైనిక శాఖ ఉన్నతాధికారి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

అమెరికా రక్షణశాఖ పరిశోధనవిభాగ కార్యదర్శి డోనాల్డ్ ఫౌసర్ సెనేట్ సాయుధబలగాల కమిటీలో మాట్లాడుతూ వియత్నాంలో విముక్తి సంఘటన పోరాటశక్తి పెరుగుతూవుంది. అత్యంత ఆధునిక ఆయుధాలు వారికి సరఫరాచేస్తున్నాయని ఆందోళన వెల్లడించారు.

1969 ఆర్థిక సంవత్సరానికి రక్షణ పరిశోధనల నిమిత్తం 8 బిలియన్ల కోట్ల డాలర్లు గ్రాంటు చేయాలన్న అమెరికా పాలకవర్గం వాదనను ఈయన బలపరుస్తూ పైవివరాలను తెలిపారు.

ప్రత్యేకించి వియత్నాంలో సోవియట్ సరఫరాచేస్తూ అత్యంత శక్తివంతమైన తారీ రాకెట్లు, టాంకు విధ్వంసక శతఘ్నులు వినియోగింపబడుతున్నాయని. ఉత్తర వియత్నామ్ వైమానిక బలగం పటిష్టవంతమైందని భవిష్యత్తులో హనోయ్ వైమానికదళం అత్యంత శక్తివంతమైన రక్షణశక్తిగా ఏర్పడే ప్రమాదం వున్నదనీ అయన అన్నారు.

మిగిలినవారినుండి ఎన్నికైనరిపబ్లికన్ ప్రతినిధి డోనాల్డ్‌రీగన్ మాట్లాడుతూ వియత్నాంలో వీత్కిన్‌లు గతసంవత్సరంకంటే నేడు బలోపేతంగా వున్నారని, శక్తివంతమైన ఆయుధాలను కలిగివున్నారని అమెరికా రక్షణశాఖ యిస్తున్న వివరాలు తెలుపుతున్నాయన్నారు.

అమెరికా విధానం మారకపోతే వియత్నాంలో యుద్ధం అంతంకాదని అన్నారు.

అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం జూలై 1వ తేదీనుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి సేటాయించిన 78 బిలియన్ డాలర్ల రక్షణశాఖ బడ్జెట్‌కు అవసరంగా అనుబంధ నిధులు అవసరమని తాను భావించడం లేదన్నారు. అయితే ముందుగా ఊహించని 6 బిలియన్ డాలర్లు అత్యవసర వ్యయానికి నిధులు బదిలీచేయవలసివుంటుందన్నారు.

రక్షణశాఖ అదనపు నిధులకై అనుబంధ నిధులను కోరుతుండడం డెమాక్రటిక్ ప్రతినిధి మైన్ మాన్స్‌ఫీల్డు సెనెట్‌లో విమర్శ చేసిన విమర్శను ప్రతిగా మాక్‌నమారా ఈ ప్రకటన చేశారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ మోటార్ సైకిల్ ఒక వ్యక్తి బలి

నామర్లకోటలో దుర్ఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

తూర్పు గోదావరిజిల్లా నామర్లకోటలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ మోటార్ సైకిల్ క్రింద పడి గాయపడ్డ ఒక వ్యక్తి, నిన్న ఆస్పత్రిలో మరణించాడు.

ఈ విషయం నేడిక్కడ కంచెల పోలీసు రిపోర్టు ద్వారా తెలుస్తోంది.

ఈ విషయంపై న్యాయ విచారణ జరపాల్సిందిగా కాకినాడ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆదేశించారని సమాచారం పేర్కొన్నది.

ఆల్ సెయింట్స్ స్కూలు టీచర్ల నిరాహారదీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 15

డిస్మిస్ చేసిన ఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగాలు యివ్వాలని డిమాండ్‌చేస్తూ సమ్మె చేస్తున్న ఆల్ సెయింట్స్ స్కూలు ఉపాధ్యాయులలో యిద్దరు నేటినుంచి హైస్కూలు ఆవరణ దగ్గరలో నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఉపాధ్యాయుల కోర్కెను బలపరుస్తూ వందలాది మంది విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

కేరళకు రు 13.68 కోట్లు లోటుబడ్జెట్

తిరువనంతపురం, ఫిబ్రవరి 81

రు 13 68 కోట్ల లోటుతో కేరళ రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి శ్రీ పి. కె. కుంజు నేడు రాత్రి శాసనసభలో ప్రతిపాదించారు.

నూతన పన్నులను వేయటంగాని, ప్రస్తుతంవున్న రేట్లను పెంచటంగాని ఆర్థిక మంత్రి చేయలేదు.

బెంగాల్ సమస్యపై కేంద్రంలో సిగపట్లు

ఇందిరా గాంధీకీ, ఇతర సీనియర్ సహచరులకు మధ్య అభిప్రాయ భేదాలు

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

బెంగాల్ శాసనసభ తిరిగి నిరవధికంగా వాయిదా పడిన ఫలితంగా ఏర్పడిన నూతన పరిస్థితిని గురించి చర్చించిన కేంద్ర మంత్రి వర్గంలో అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి.

వెంటనే బెంగాల్లో రాష్ట్రపతిపాలనను రుదించాలని మంత్రివర్గంలో కొందరు నెలకొల్పి. తర్వాత సద్యంతర ఎన్నికలు జరపాలని ఇందిరాగాంధీ సన్నిహితులు తెలుపుతున్నది. అదేరాజ్యాంగ సంక్షోభానికి సరైనమార్గమని ఆమె వాదం.

రాజ్యాంగంలోని 356 వి నిబంధనక్రింద శాసనసభను కొంతకాలం రద్దుచేసి, శాసన సభ నిబంధనలను పార్లమెంటుచే మార్చించి, తద్వారా సభ్యుల్ని కట్టడి చేయాలని, హోంమంత్రి చవాన్ మరికొందరు మంత్రులు కోరుతున్నారు.

చవాన్ వాదనను డిప్యూటీ ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి కూడా బలపర్చారు. ఈ విధేయాల ఫలితంగా తుదివిర్ణయం ఏదీ జరగలేదు.

తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల్ని తిరిగి రాజీకుదుర్చుకోవటానికి అవకాశం యిచ్చి తమ మిత్రుడయిన అతుల్యఘోష్‌ను ఎలాగయినా రక్షించాలని మంత్రివర్గంలో కొందరు తాపత్రయ పడుతున్నారు.

356 వి నిబంధనను ప్రయోగించడం వల్ల బెంగాల్ సంక్షోభం మరింత క్లిష్టంగాలదని ఇందిరాగాంధీ గట్టిగా చెప్పినట్లు తెలుస్తోంది. పి. సి. ఘోష్ ప్రభుత్వం తిరిగి మెజారిటీ సంపాయించగలదన్న హామీ గ్యారంటీ ఏమీ లేదని ఆమె అన్నారు.

ప్రతిపక్ష నాయకులతో చవాన్ సంభాషణలు

బెంగాల్ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి చవాన్ ఈరోజు పార్లమెంటులో వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులతో చర్చలు జరిపారు.

గవర్నర్ వ్యవహరించాల్సిన పద్ధతుల గురించి ఆయనకు స్పష్టంగా సూచనలు

(మిగతా 5 వ పేజీలో)

బెంగాల్ శాసనసభ స్పీకర్ పై చవాన్ ఆక్రోశం

రాజ్యాంగం ప్రకారం శాసనసభ పనికి ఆటంకంకల్గించారని లోక్‌సభలో ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

ప్రస్తుతం బెంగాల్లో అధికారంలో వున్న పి సి ఘోష్ ప్రభుత్వం చట్టబద్ధ మయిన ప్రభుత్వమేనని కేంద్ర హోంమంత్రి చవాన్ ఈ రోజు లోక్‌సభలో డబాయించారు. తన వాదనను సమర్థించుకోవటానికి కలకత్తా హైకోర్టు యిచ్చిన తీర్పు నొకదానిని ఉటంకించారు.

శాసనసభను తిరిగి నిరవధికంగా వాయిదా వేయడంద్వారా రాజ్యాంగం ప్రకారం శాసనసభ పనికి స్పీకర్ శ్రీ బెనర్జీ ఆటంకం కల్గించారని ఆరోపించారు

బెంగాల్ గవర్నర్‌వద్దనుండి తాను సేకరించిన సమాచారాన్ని వివరిస్తూ వివేదిక యివ్వడానికి వచ్చిందని, వివేదికను యివ్వకుండా తాను అడ్డుపడ్డానని ఆయన అన్నారు.

"గవర్నర్‌ను డిస్మిస్ చేయాలని" ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

బెంగాల్ పరిస్థితిపై మొదట లోక్‌సభలో ఆ తర్వాత రాజ్యసభలో చవాన్ ప్రకటనలు చేశారు.

రాజ్యసభలో శ్రీ చిత్తబసు, మరికొందరు సభ్యులు హోంమంత్రిని ప్రకటన చేయమని డిమాండ్ చేశారు.

ఘోష్ ప్రభుత్వంతప్పుడుపద్ధతిన దేవనిహోంమంత్రి చవాన్ అన్నారు. ఉభయసభలలోనూ ప్రతిపక్ష సభ్యులు "సిగ్గుసిగ్గు" అని కేకలు వేశారు.

ఘోష్ మంత్రివర్గానికి మెజారిటీవుందో లేదో తేల్చాలిన్నింది శాసనసభ మాత్రమేనని, అదేబలాబలాలనిర్ణయ సరియైనపద్ధతి అని చవాన్ అన్నారు.

బెంగాల్లో రాష్ట్రపతి పాలన నెలకొల్పాలన్న డిమాండ్‌ను గురించి ప్రస్తావించి ఇప్పుడు ఆ విషయం గురించి తామేమీ చెప్పదలచలేదని అన్నారు.

చివరి సరకు ప్రతిఘటన

డి. యం. కె. ప్రభుత్వాన్ని కూలదోస్తే తప్పదని పార్లమెంటు సభ్యుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

మద్రాసు రాష్ట్రంలోని డి. యం. కె. ప్రభుత్వాన్ని కొలగించడానికి ప్రయత్నిస్తే తమిళనాడులో చివరి మనిషి వరకూ ప్రతిఘటించి కేంద్రప్రభుత్వాన్ని పతనంగావించేదాకా విశ్రమించేదేలేదు లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ యస్. కె. వంబందన్ (డి. యం. కె) అన్నారు.

రాజ్యాంగంలో పేర్కొన్న మేరకు డి. యం. కె. ప్రభుత్వం హిందీకి తగినస్థానం యివ్వడంలేదనీ అందుచేత డి. యం. కె. ఎదుర్కొన్నవన్నీ కూలదోయాలనీ నిన్న సభలో గోవిందన్ (కాం) కోరుతూ చేసిన ప్రసంగానికి సంబంధం పైనమాదానం యిచ్చారు.

కాంగ్రెసు నాయకుల హిందీ ఉన్మాదిరాగాలే పై సూచనలకు అవకాశం యిస్తున్నాయని కూడా ఆయన విమర్శించారు. అటువంటి ప్రకటనలు విచ్ఛిన్నకరం. కార్యకర్తలు హింసాపరాయణులకు పూనుకొనే బట్టి లేదు, గొడవలుసృష్టించి తమిళనాడు కాంగ్రెసుకు ప్రోత్సాహం యిస్తాయని ఆయన అన్నారు.

ఐ. రా. స వాణిజ్య మహాసభ

సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

ఐ. రా. స. వాణిజ్య మహాసభ నేటి మధ్యాహ్నం సోమవారం నాటికి తిరిగి వాయిదా వేయబడింది.

ఈపెద్దమనిషేమో
సంబరాల సాంబయ్యగారు
చుక్కలదిబ్బప్రెసిడెంటుగారు
సమితిప్రెసిడెంటుగారు డ్రైవరుగా
వున్నప్పుడు ఈయన క్లీనరు.
మంజులాబారి చిత్రం చూడండి!
నిలువుదోపిడీ

బెంగాల్లో

గ్రామసీమలకు విస్తరిస్తున్న శాసనోల్లంఘనోద్యమం

కలకత్తా, ఫిబ్రవరి 12

బహిష్కరణ నిర్వహిస్తున్న శాసనోల్లంఘనోద్యమం బెంగాల్ గ్రామసీమలంతటా మహా వేగంగా వ్యాపిస్తున్నది.

గత వారంలో రాష్ట్రం మొత్తం 50 వి. డి. వో ఆఫీసులు రిజిస్ట్రార్ ఆఫీసులు ఎడుట శాసనోల్లంఘనం జరిగింది. 5 వేల మంది నిర్బంధింపబడ్డారు. వీరిలో కలుపుకొని మూడోదశ ఉద్యమంలో అరెస్టయిన వారి మొత్తం సంఖ్య 10 వేలు వారిలో 9 వేలమంది గ్రామీణ రైతాంగం.

గ్రామసీమలనుండి కలకత్తాకు వచ్చే వాలంటీర్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నది. గతవారం పురులియా నుండి 450 మంది వాలంటీర్లు వచ్చారు. వారిలో 23 మంది మహిళలు 11 మంది బాలబాలికలు 1930 శాసనోల్లంఘనంలో పాల్గొన్న అనేక మంది కుటుంబీకులు తిరిగి ఈ ఉద్యమంలోనూ చేరుతున్నారు.

అదే విధంగా మిడ్నాపూర్ నుండి ఫిబ్రవరి 8 9 తేదీలలో 400 మంది వాలంటీర్లు కలకత్తా చేరుకున్నారు.

ఈ వాలంటీరు దళాలకు స్థానిక కమ్యూనిస్టు నాయకులు నాయకత్వం వహించారు.

మిడ్నాపూర్ దళానికి రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు, జిల్లాసమితి కార్యదర్శి నరోజ రాయ్ నాయకత్వం వహించగా, పురులియా దళానికి, పార్లమెంటు సభ్యుడు కమ్యూనిస్టు నాయకుడూ ఐన జె. ఎం. బిస్వాస్ నాయకత్వం వహించారు.

ఈ రైతు వాలంటీర్లు కలకత్తాలో సత్యాగ్రహం చేసినంతకాలం కలకత్తా పట్టణ ప్రజలు ఎంతో ఆప్యాయంగా వారికి స్వాగతమిచ్చారు. వారిచారికి రేవన్లకూ బాధపడుతూ కూడా, రొట్టెలు, కూరలు, పప్పు, బెల్లం మొదలైనవన్నీ వాలంటీర్లకు సమకూర్చారు.

రైతాంగానికి: పట్టణ ప్రజానీకానికి మధ్య పెరుగుతున్న ఈ అనుబంధం కీలుబొమ్మ హోమ్ మంత్రివర్గానికి గాభరా కలిగిస్తున్నది.

వాలంటీర్లు వినపడుతున్న గృహ యజమానులను కూడా నిర్బంధిస్తున్నది. మహిళలైన, దారుణమైన దాడులు అవమానాలు జరుపుతున్నారు.

శాంతియుతంగా శాసనోల్లంఘనం చేస్తున్న వారిని నిర్బంధించి, ఆ సమ్మెట, పోలీసులపై వాడు దాడిచేసినట్లు కల్పిత కేసులు పెడుతున్నారు.

హోమ్ మంత్రివర్గానికి అలరు పుడియలు సమీపించాయనడానికి ఇవన్నీ చిహ్నాలు.

శాసనమండలిలో ప్రతిపాదనకు అభ్యంతరం

జనసంఘ్ సభ్యుని పాయింట్ ఆఫ్ ఆర్డర్ తిరస్కృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జీతాలు బకాయిలు చెల్లించలేని రాష్ట్ర ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదించే హక్కు లేదని, శాసన మండలిలో బడ్జెట్ ప్రసంగం చేయడానికి సభానాయకులు శ్రీ తోట రామస్వామి లేవగానే జనసంఘ్ సభ్యులు శ్రీ వి. రామారావు అభ్యంతరం తెలుపుతూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు.

బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుంది గనుక, అందుకోసరైన బడ్జెట్ సమర్పించే అధికారం ప్రభుత్వానికి వుందని సభాధ్యక్షులు శ్రీ గొట్టిముక్కల ప్రహ్లాదరావు రూలింగ్ ఇచ్చారు.

బడ్జెట్‌ను ప్రతిపాదించడానికి సభానాయకులు తిరిగి లేవగానే, శ్రీ రామారావు మరో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ లేవబోయి వెంటనే సభాధ్యక్షులు శ్రీ రామారావును కూర్చోమని ఆదేశించారు. అంతట స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ డి. కొండయ్యచారి లేచి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తీసుకోకుండా నిరోధించే హక్కు ఎవరికీ లేదు అన్నారు.

ఉభయసభలలో ఒకేరోజు బడ్జెట్ ప్రవేశపెట్టాలని వుంది. అయితే శాసన మండలిలో బడ్జెట్ ఆలస్యంగా ప్రవేశపెడుతున్నారు. గనుక, బడ్జెట్ ప్రవేశపెట్టే హక్కు మంత్రికి లేదని శ్రీ రామారావు అన్నారు.

మొదటి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌తో కాలహరణం చేసింది మీరే గనుక, బడ్జెట్‌ను ఇప్పుడు మంత్రి ప్రవేశపెట్టవచ్చునని సభాధ్యక్షులు రూలింగ్ ఇచ్చారు.

బెంగుళూరులో విద్యార్థులపై బాష్పవాయువు

బెంగుళూరు, ఫిబ్రవరి 15

నేటి సాయంత్రం యిక్కడ హిందీ వ్యతిరేక ఆందోళన జరుపుతున్న విద్యార్థులను చెదర గొట్టడానికి పోలీసులు మొదటలాఠీ ఛార్జి జరిపారు. లాభం లేకపోవడంతో బాష్పవాయువు ప్రయోగించారు. విద్యార్థులు రాళ్ళు రువ్విన్నట్లు పోలీసులు ఆరోపించారు.

బెంగుళూరులోని అన్ని కళాశాలలూ నేటినుండి మూసివేసినా, విద్యార్థులు తమ హిందీ వ్యతిరేక ఆందోళన కొనసాగిస్తూనే వున్నారు. విద్యార్థులు పట్టణం అంతటా హిందీవ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరిపారు.

ఢిల్లీ వాణిజ్య సభ అకస్మాత్తుగా వాయిదా

ఆఫ్రికా ప్రతినిధి మాట్లాడబోతుండగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వాణిజ్యాభివృద్ధి మహాసభకు స్థానాన్ని నిన్న సాయంత్రం 5.15 నిలకు వాయిదా వేయడంతో దక్షిణాఫ్రికా ప్రతినిధి మాట్లాడబోయేది వీలు లేకుండా పోయింది.

దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగించే సమయంలో అధ్యక్షవర్గంలోని ఏడేళ్ల నడుమూ అధ్యక్ష స్థానంలో కూర్చోటానికి నిరాకరించడంతో సభ వాయిదా వేయాల్సి వచ్చింది.

దక్షిణాఫ్రికా ప్రతినిధి మాట్లాడబోతాడని తెలియడంతోనే అనేకమంది ఆఫ్రికా, పోర్చుగీసు దేశాల ప్రతినిధులు వాకౌట్ చేయటానికి వీలుగా నక్కుతున్నారు.

ఇంతలో అధ్యక్ష స్థానంలోవున్న శ్రీ దినేష్‌సింగ్ మహాసభ కార్యదర్శిని పిలిచి, రేపటివరకు మహాసభను వాయిదావేస్తూ ప్రకటన చేయించారు. ఈ నిర్ణయం మహాసభ ప్రతినిధులకు ఆశ్చర్యం కలించింది.

దక్షిణాఫ్రికా ప్రతినిధి మాట్లాడటానికి ముందు అధ్యక్షస్థానంలో ఉపాధ్యక్షుల్లో ఒకరిని కూర్చోబెట్టడానికి దినేష్‌సింగ్ యత్నించాడు.

కాని అలా చేయటానికి ఎవరూ లభించ లేదు.

ఈ రోజు సమావేశంలో తాను ప్రసంగించదలచలేదని దక్షిణాఫ్రికా ప్రతినిధి చెప్పారు.

జుజ్జివరం డైనేజి స్కీము వాయిదా

ఆర్థిక క్లిష్టపరిస్థితి కారణమని మంత్రి సాక్షి

హైదరాబాదు, ఫిబ్రవరి 15

కృష్ణాజిల్లాలోని జుజ్జివరం డ్రైనేజీస్కీము ప్రతిపాదన పరిశీలనలోనుంది నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి తెలిపారు. శ్రీమతి కస్తూరిదేవి ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగాఉన్న దృష్ట్యా, ఆ విషయం వెనుకబడిందన్నారు. 1963 ఎప్రిల్ నాటికి ఆర్థిక పరిస్థితి మెరుగైనట్లయితే అప్పుడు తగు చర్యలు చేపట్టాల్సిందిగా చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశంపంపిస్తామని మంత్రి తెలిపారు.

ఎన్. వేమయ్య ప్రశ్నకు సమాధానం చెపూ 1966.67 లో 7,10,283 కిలోల వ్రాగలెగ్స్ దారా నుండి ఎగుమతి చేయబడ్డాయనీ అందు మూలంగా 88,02,810 రూపాయల విదేశీ మారకం లభించిందని ప్రశ్నాకర్తలు. ఎగుమతుల మంత్రి శ్రీ నారాయణరెడ్డి తెలిపారు.

నూనెలు, ఎప్పు పూలు ఇంజనీరింగ్ వస్తువులు, చేతి వస్తువులు మొదలైన 15 రకాల వస్తువులను ఎగుమతి చేసేందుకు ఒక జాబితా తయారు చేయాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందని వ్యయుతుల సుబ్బయ్య నాయుడు మంత్రి తెలిపారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 15 లక్షల 40 వేలు అవుతుందని అంచనా వేశారనీ మొత్తం పని 1963 జూన్ నాటికి పూర్తవుతుందనీ కమ్యూనికేషన్ల మంత్రి తెలియచ్చారు.

శ్రీ గోవిందరావు ప్రశ్నకు సమాధానమిస్తూ అనకాపల్లిలో ఇటీవల ప్రారంభించబడిన మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును ఎత్తివేసే ప్రతిపాదన లేదని న్యాయ శాఖామంత్రి శ్రీ నారాయణరెడ్డి తెలిపారు.

చిత్తూరు జిల్లాలో ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుండి న్యాయ విధానంలో నూతన పథకం ప్రవేశ పెట్టబడుతుందని శ్రీ జి. కేశవయ్య మంత్రి తెలిపారు.

హ్యూస్టోనికంట్రోల్ కమిషన్ బృందం ఉపసంహరణ

హ్యూస్టన్, ఫిబ్రవరి 16

హ్యూస్టనగరంలోని అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ బృందం హ్యూస్టనగరం నుండి ఉపసంహరించ బడింది. ఇటీవల ప్రారంభమయిన పోరాటంలో కంట్రోల్ కమిషన్ బృందంలోని ఇద్దరు భారతీయులు గాయపడటంతో ఈ నిర్ణయం జరిగింది.

రూర్కెలా ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మె

రూర్కెలా, ఫిబ్రవరి 14

గత సోమవారం నాడు ఢిల్లీలో ఇంజనీరింగ్ విద్యార్థుల నిర్బంధాన్ని నిరసిస్తూ రూర్కెలా నిట్ విద్యాలయ ఇంజనీరింగ్ యూనిట్‌కి చెందిన 2 వేలకు మంది పైగా విద్యార్థులు నేడు నిరసన సమ్మెను జరిపారు.

అమెరికాకు సోవియట్ తీవ్ర హెచ్చరిక

పశ్చిమ బెర్లిన్‌లో బాన్ కార్యకలాపాలకు నిరసన

బెర్లిన్, ఫిబ్రవరి 16

పశ్చిమబెర్లిన్‌లో అత్యధికంగా వైమానికి పెంచి పశ్చిమ బెర్లిన్‌ను తమ పూర్తి అదీనత్వంక్రిందకు తీసుకొనాలనడానికి పశ్చిమ జర్మనీ చేస్తున్న ప్రయత్నాలవల్ల పశ్చిమ బెర్లిన్‌లో అమెరికా సైనికబలగాల ఉనికికే నష్టాలు చేయవలసి వస్తుందని సోవియట్ యూనియన్ అమెరికాను హెచ్చరించింది.

పశ్చిమ బెర్లిన్‌లో పెచ్చు పెరుగుతున్న పశ్చిమ జర్మనీ సైనిక కార్యకలాపాలపై సోవియట్ యూనియన్ తీవ్రంగా హెచ్చరించింది.

తూర్పు జర్మనీలోని సోవియట్ రాయబారి, పశ్చిమ జర్మనీలోని అమెరికా రాయబారికి ఈ హెచ్చరిక లేఖను మోసి అందజేశారు.

పశ్చిమ బెర్లిన్‌ను క్రమంగా తమ యుద్ధ సన్నాహాలకు స్థావరంగా చేసుకొనడానికి బాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అయితే ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో మిత్ర దేశాల మధ్య జరిగిన ఒప్పందాలు సమసిరింది, పశ్చిమ బెర్లిన్ ప్రతిపత్తి ఈ ప్రయత్నాలకు మార్గాలేవీ నిష్క్రియీకరించింది.

పశ్చిమబెర్లిన్‌లో ఎత్తివేయజూసే ప్రయత్నం ఒక పథకం ప్రకారం 20 వేలమంది తన పౌర సైనికాధికారులను నియమించింది. ఇవి పూర్తయ్యే దశ ఎదుద్ధ దర్శ అని సోవియట్ పేర్కొన్నది.

పశ్చిమ బెర్లిన్‌లో బాన్ ప్రభుత్వం జరుపుతున్న దుష్ట వ్యతిరేక దర్శలకు అమెరికా ఏమాత్రమూ అభ్యంతరం చెప్పకపోగా వాటిని ప్రోత్సహిస్తున్నది.

పశ్చిమబెర్లిన్ ప్రస్తుత ప్రతిపత్తిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని పశ్చిమ జర్మనీ పట్టు వ్యతిరేక దర్శలకు పూనుకోవడం ద్వారా అది క్లిష్ట మార్గంలో అడుగు పెడుతూ వుంది.

యూరప్ ఉద్రిక్తతను రెచ్చగొట్టడానికి దానికంటూ పశ్చిమ బెర్లిన్‌ను ఉపయోగించుకోవాలని పశ్చిమ జర్మనీ సాగిస్తున్న ఈ కమ్యూనిస్టు దర్శల మూలంగా ఏర్పడే ప్రమాదాన్ని అమెరికా గుర్తించాలి. ఇదేసాగితే పశ్చిమ బెర్లిన్‌లో అమెరికా దేనల ఉనికిని గురించి సవాల్ చేయవలసివస్తుంది అని సోవియట్ హెచ్చరించింది.

పశ్చిమ బెర్లిన్‌లోని బ్రిటిష్ - ఫ్రెంచి రాయబారులను ఎత్తిన ఇలాంటి లేఖలను సంవత్సరం జరిగిందని తూర్పు జర్మనీ వార్తా సంస్థ ప్రకటించింది.

పశ్చిమ బెర్లిన్ ప్రశ్న గురించి గత రెండు నెలలో సోవియట్ అమెరికాను హెచ్చరించడం ఇది రెండవ వ్యాయం. పశ్చిమ బెర్లిన్‌పై తన అధికారాన్ని స్థాపించుకోవాలన్నదుద్దేశ్యంతో బాన్ ప్రభుత్వం ఈ నగరాన్ని తన పార్లమెంటరీ కమిటీల సమావేశాలకు, తదితర ప్రభుత్వ కార్యకలాపాలకు అధికంగా ఉపయోగించుకోవడం కోవడం పై హెచ్చరిక చేస్తూ సోవియట్ జనవరి 8 వ తేదీన బాన్ ప్రభుత్వానికి తీవ్ర నిరసన పంపింది.

పశ్చిమ బెర్లిన్ ప్రతిపత్తి గురించి సోవియట్ యూనియన్ కు ఆగ్రహం తెప్పించడంద్వారా క్లిష్ట పరిస్థితి ఏర్పడ్డ తెచ్చి పెట్టుకోవద్దని పశ్చిమ జర్మనీ నాయకులకు అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్‌తోసహా అమెరికా ఉన్నతాధికారులతో రహస్యంగా హెచ్చరికలు చేసినట్లు తెలియవస్తున్నది.

ఉల్‌బ్రిక్ట్ నిరసన

బెర్లిన్, ఫిబ్రవరి 16

పశ్చిమ బెర్లిన్‌లో తమ పెత్తనాన్ని విస్తరించ చేసుకోవాలనే దుష్టయత్నంతో బాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విస్తరణ కర విధానం సహింప వీలులేనిదిగా తయారైందని తూర్పు జర్మనీ అధ్యక్షుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నిన్నటి హెచ్చరించారు.

తూర్పు బెర్లిన్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో ఉల్‌బ్రిక్ట్ ప్రసంగిస్తూ, పశ్చిమ బెర్లిన్‌ను నాటోకన్న కూడుమి స్థావరంగానూ, రాబడాకు కాష్టంగానూ తయారుచేయడానికి పశ్చిమ జర్మనీ ప్రయత్నిస్తున్నదనీ ఆయన హెచ్చరించారు.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం దక్షిణాన్ని ఉల్లంఘించి, కమ్యూనిస్టు దర్శలను పాటిస్తున్నదని ఈ దర్శలు పశ్చిమ బెర్లిన్ యథాపూర్వస్థితికి విఘాతం కల్పిస్తున్నవి. వీటిని సహించబోము అని ఆయన హెచ్చరించారు.

13 కోట్లు మిగులుతో గుజరాత్ బడ్జెట్

అహ్మదాబాద్, ఫిబ్రవరి 16

రు. 13 కోట్లు మిగులుతో గుజరాత్ ప్రభుత్వ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి శ్రీ జైశ్వంత్ మెహతా నేడు రాష్ట్రశాసన సభలో ప్రతిపాదించారు.

రెవిన్యూ భాగంకింద ఆదాయం 164 53 కాగా వ్యయం 151 53 కోట్లు వుంటుందని మంత్రి చెప్పారు.

పెట్రోలియం పన్నుల కారణంగా మొత్తం మీద కోటి తేలే అవకాశం వున్నా, పొదుపు చర్యలద్వారా ప్రభుత్వం మిగులు తేల్చటానికి నిశ్చయించుకున్నదని అన్నారు.

బడ్జెట్ పట్ల రాష్ట్ర ఉద్యోగుల ఆశాభంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నిన్న చేసిన బడ్జెట్ ప్రసంగం రాష్ట్ర ఉద్యోగులకు ఆశాభంగం కల్గించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల, ఆర్థికమేధావుల సమిష్టి కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందరరావు అన్నారు.

ఉద్యోగుల వేతనాలు, సర్వీసు పరిస్థితులు సమగ్రంగా పరిశీలించి, కనుగుణంగా నిర్ణయం తీసుకోవడానికి ఏర్పాటు చేసిన పే కమిషన్ నివేదికను ప్రభుత్వం ఆమోదించి, ఆ నివేదికను అమలుపరచడానికి ఒక నిర్దిష్ట కాలపరిమితిని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రకటించకపోవటం ఆశ్చర్యం కల్గించిందని అన్నారు.

ఇటీవల 20 శాతం జీతాలు పెంచినప్పుడు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ముఖ్యమంత్రి పేర్కొన్నారనీ, పెంచినప్పుడు ఇచ్చిన హామీ నగదు మాత్రమే నగదు రూపంలో ఉద్యోగులకు ముట్టజెబుతుందన్న నమ్మకాన్ని ముఖ్యమంత్రి తన ప్రసంగం ద్వారా సడలించారనీ, ఉద్యోగులు సర్వీసు సమస్యలు పరిష్కరించబడుతాయనీ ఆశించారనీ, లేకపోతే ఉద్యోగులు పనిచేయటం ఆపాల్సి వుంటుందనీ అన్నారు.

ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం ద్వారా వ్యక్తమయిన రాష్ట్ర ప్రభుత్వ విధానం చూచిన తర్వాత, ఉద్యోగుల కోర్కెల సాధనకు పోరాటానికి ఉన్నత మించటమే కార్యాచరణ సమితికి మార్గాంతరంగా కనబడుతున్నదని అన్నారు.

వియత్నాంపై మంత్రివర్గం చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

నేటి సాయంత్రం జరిగిన కేంద్రమంత్రి వర్గ సమావేశంలో వియత్నాం సమస్యపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.

ప్రస్తుత స్థితిలో వియత్నాం యుద్ధ నివారణకు భారతదేశం ఇప్పటికిప్పుడు చేయగల్గింది ఏమీలేదని మంత్రివర్గసభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు.

సోవియట్ ప్రధాని కోసిగిన్‌తోనూ, మార్షల్ టిటోతోనూ జరిపిన చర్చల వివరాలను ఇందిరాగాంధి ఈ సమావేశంలో మంత్రివర్గ సభ్యులకు వివరించారు.

మేలో హర్యానా ఎన్నికలు

రాజ్యసభలో న్యాయశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

హర్యానా మధ్యంతర ఎన్నికలు మే మాసంలో జరుగుతాయని, ఓటర్ల జాబితాలు మార్చి నెలాఖరుకు పూర్తవుతాయని న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ఈరోజు రాజ్యసభకు చెప్పారు.

ప్రధాన ఎన్నికల అధికారి వివిధ వార్డులు, నాయకులతో చర్చలు జరిపారని, ఎన్నికల తేదీల విషయంలో పూర్తి అంగీకారం కుదిరిందని ఆయన అన్నారు.

సవరణ

ఇదేరోజు 'విశాలాంధ్ర' పత్రిక 4 పేజీలో 5 వ కాలంలో చింతలపూడి తాలూకా తూర్పుగోదావరి జిల్లాలో వున్నట్లు పొరపాటున పడింది. ఆ వార్తను పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి తాలూకా అని చదువుకోవాలి. (సి.బి.సం)

విజయవాడలో బ్యాంకు ఉద్యోగుల నిరసన ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 15

బ్యాంకులపై సామాజిక కంట్రోలు పేరుతో బ్యాంకు ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ హక్కులను హరించేందుకు, బ్యాంకు యజమానులూ, ప్రభుత్వం కలిసి పథకాలు వేసి యాభైయేళ్ళ వ్యతిరేకంగా దేశవ్యాపితంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా యీరోజు విజయవాడలోని బ్యాంకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆఫీసుకు హాజరయ్యారు. యీనెల 29 వ తారీఖు నిరసన సమ్మెను బ్యాంకు ఉద్యోగులు దేశ వ్యాపితంగా జరుపుతున్నారు

అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ రూపొందించిన యీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వర్తించుటకు ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ కేంద్ర సమితి అత్యవసరంగా ఇటీవల సమావేశమై కార్యాచరణ సమితిని ఎన్నుకొన్నది. ఆంధ్రప్రదేశ్‌లోని సేవ్ బ్యాంకు ఉద్యోగుల పోరాటంలో సంఘీభావం ప్రకటించుటకు కూడా యీ సమావేశంలో నిర్ణయం చేశారు.

స్థానికంగా వుండే సమస్యల సంబంధం కనుగుణం సమావేశమై కార్యాచరణ సమితులను ఎన్నుకొని తమ కార్యకలాపాలను ప్రారంభించాలని కూడా నిర్ణయించారు.

బ్యాంకు ఉద్యోగుల ఆందోళనతో మిళితమై పర్యవసించిందిగా కూడా రాష్ట్ర కేంద్ర కమిటీ ప్రకటించింది.

బ్యాంకు ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ హక్కులను హరించేందుకు, బ్యాంకు యజమానులు, ప్రభుత్వమూ పథకాలు రూపొందించిన కుట్రకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని బ్యాంకు ఉద్యోగులు అందరూ పోరాటంలో పాల్గొనవలసిందిగా యీ సమావేశం కోరింది.

ఫిబ్రవరి 15 వ తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి ఆఫీసులకు వెళ్ళి బ్యాంకుల ఆఫీసులముందు ఉద్యోగులు ధర్నాలు జరిపారు.

23వ తారీఖు పూర్తిగాపని జరగకుండా జరిపిన సభలు జరుపబడ్డాయి. 144 సెక్షన్ విధించి వున్నప్పటికీ కేవలం బహిరంగసభలు మాత్రమే జరుపుకున్నారు.

బొంబాయిలో

బొంబాయిలో వేలాది ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నగర వీధులలో ప్రదర్శనలు జరిపారు.

సుబోధ్‌కాంత్‌లోని ఇతర బ్యాంకులలో కూడా పెద్దఎత్తున ప్రదర్శనలు జరిగాయని సుబోధ్‌కాంత్ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ప్రకటించింది

కేరళలో

ఉద్యోగుల ట్రేడ్‌యూనియన్ హక్కులను హరించే బ్యాంకింగ్ చట్టం సవరణ బిల్లుకు అనుమతిగా కేరళ అంతటా నిరసన ప్రదర్శనలు జరిగాయి.

ఖేసాన్‌పై అమెరికా అణ్వాస్త్ర దాడికి సన్నాహం

జాన్సన్ యుద్ధోన్మాద పథకాలపై సెనెటర్ ఫుల్‌బ్రైట్ వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 16

దక్షిణవియత్నాంలో అమెరికా అణుబాంబులు వేయబోతుంటే అమెరికా అధికారులు కాయిస్తున్నప్పటికీ ఖేసాన్ మెరైన్ స్థావరాన్ని నిలుపుకోవడానికి అమెరికా అణుబాంబులను ఖచ్చితంగా ఉపయోగించవచ్చునని సెనెటర్ విలియం ఫుల్‌బ్రైట్ నిన్న ఇక్కడ స్పష్టీకరించారు.

అణ్వాయుధ సమస్యపై అమెరికా సమితి - విదేశాల అధికారి జనరల్ ఎల్ విలియమ్ చేసిన ప్రకటన "కనీసం ఖేసాన్ రక్షణం అణ్వాయుధాలు ఉపయోగించ బడతాయి" అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోందని ఫుల్‌బ్రైట్ అన్నారు.

జనరల్ విలియమ్ అభిప్రాయాలను, అమెరికా విదేశాంగ మంత్రితో సహా ఉన్నతాధికారుల అభిప్రాయాలను సవాల్ చేస్తూ ఫుల్‌బ్రైట్ నిన్న సెనెట్ ప్రకటన జారీచేశారు.

వియత్నాంలో అణ్వాయుధాలను ఉపయోగించే అవకాశం మేరకు లేదన్న విషయమై స్పష్టంగా దృష్టిపెట్టాలని సూచనలను అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, విదేశీ సంబంధాల కమిటీ సమావేశంలో సర్దుబాటుచేశారు.

ఈ విషయమే రస్క్ సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ఛైర్మన్‌కు రాసిన లేఖను ఫుల్‌బ్రైట్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

వియత్నాంలో అణ్వాయుధాలను దించాలా లేదా అన్న విషయంలో దృష్టి చేయడం తమ దేశానికి "హానికరమైనది" రస్క్ ఈ లేఖలో పేర్కొన్నారు.

ఈ చర్చలను సెనెటర్ ఫుల్‌బ్రైట్ మాత్రం "రిస్తూ వియత్నాం యుద్ధంలో అమెరికన్ అణ్వాస్త్రాలు ఉపయోగించడమే మనదేశానికి పూర్తిగానే, విధ్వంసం తెచ్చిపెడుతుంది" అని అన్నారు. హిరోషిమా నాగసాకి నగరాల విధ్వంసనతర్వాత అణ్వస్త్ర వ్యాప్తిని నిర్మూలించాలన్న ప్రపంచవ్యాప్త అభిప్రాయాన్ని సైతం అమెరికా భంగం చేయకపోవడాన్ని తాను పూర్తిగా నిరసిస్తున్నానని ఫుల్‌బ్రైట్ అన్నారు.

వియత్నాంలో అమెరికా అణ్వస్త్రాలను ఉపయోగించే అవకాశం మేరకేలేదు అమెరికారక్షణమంత్రి మెక్‌నమారా నిన్న ఇక్కడ బుకాయించారు.

వియత్నాంలో తమ లక్ష్యం పరిమితమైనదేనని అన్నారు.

మెక్‌నమారా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వియత్నాంలో అణ్వస్త్ర ఉపయోగ అవసరాలను గురించి తాము ప్రస్తావించలేదన్నారు. దక్షిణ వియత్నాం ప్రజల హక్కులను కాపాడడమే తమ ధ్యేయమన్నారు

అమెరికా పార్లమెంటు అప్రూవ్ చేసిన సమావేశంలో మెక్‌నమారా దక్షిణవియత్నాంలో అమెరికన్ బలగాల అభివృద్ధి వెస్ట్‌మోర్‌లాండ్ కోర్కెలను గట్టిగా బలపరచినట్లు తెలియజేస్తున్నది

ఉత్తరకొరియా అమెరికాల మధ్య 6. వ దఫా చర్చలు

పనిమున్, ఫిబ్రవరి 16

ఉత్తరకొరియా తీర జిల్లాలో ప్రవేశించి అనేక రక్షణదళాలను దొరికిన అమెరికాగూఢచారి నౌక ప్యూబ్లో విషయంపై అమెరికా ప్రతినిధి ఉత్తరకొరియాతో ఎడతెరిగిచర్చలు జరిపారు. ఇవి దేశాల మధ్య ఇలా చర్చలు జరగడం. ఇది 6 వ దఫా.

కొరియా నిర్మాణ మండలంలోని ఒక గ్రామంలో, ఈ సంభాషణలు 50 నిముషాలు జరిగాయి

ఈ సంభాషణలు జరుగుతుండగా అమెరికా ప్రత్యేక రాయబారి సిరస్ వాన్స్ దక్షిణ కొరియా అధ్యక్షుడు చుంగ్ హీ పార్కుతో సంభాషణలు జరిపారు.

ఈరోజు సెనెటర్ ఫుల్‌బ్రైట్ మాట్లాడుతూ "వియత్నాం యుద్ధంలో అమెరికన్ అణ్వాస్త్రాలు ఉపయోగించడమే మనదేశానికి పూర్తిగానే, విధ్వంసం తెచ్చిపెడుతుంది" అని అన్నారు. హిరోషిమా నాగసాకి నగరాల విధ్వంసనతర్వాత అణ్వస్త్ర వ్యాప్తిని నిర్మూలించాలన్న ప్రపంచవ్యాప్త అభిప్రాయాన్ని సైతం అమెరికా భంగం చేయకపోవడాన్ని తాను పూర్తిగా నిరసిస్తున్నానని ఫుల్‌బ్రైట్ అన్నారు.

వియత్నాంలో అమెరికా అణ్వస్త్రాలను ఉపయోగించే అవకాశం మేరకేలేదు అమెరికారక్షణమంత్రి మెక్‌నమారా నిన్న ఇక్కడ బుకాయించారు.

వియత్నాంలో తమ లక్ష్యం పరిమితమైనదేనని అన్నారు.

మెక్‌నమారా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వియత్నాంలో అణ్వస్త్ర ఉపయోగ అవసరాలను గురించి తాము ప్రస్తావించలేదన్నారు. దక్షిణ వియత్నాం ప్రజల హక్కులను కాపాడడమే తమ ధ్యేయమన్నారు

అమెరికా పార్లమెంటు అప్రూవ్ చేసిన

డయాన్ అమెరికా పర్యటన వాయిదా

న్యూయార్క్, ఫిబ్రవరి 16

పశ్చిమాఫ్రికాలో తిరిగి ఇజ్రాయిల్ - జోర్డాన్‌ల మధ్య సంప్రదింపులు ప్రారంభమైన దృష్ట్యా ఇజ్రాయిల్ రక్షణమంత్రి జనరల్ మోషే దయాన్ తన అమెరికా పర్యటనను నిన్న వాయిదా వేసుకున్నారు.

అమెరికాలోని యూదుల అధ్యక్షుడు న్యూయార్క్ - లాస్ ఏంజిల్స్, చికాగో నగరాల్లో అనేక బహిరంగసభల్లో ప్రసంగించడానికి మోషేదయాన్ అమెరికా వెళ్ళవలసి వుందని ఒక పత్రికా ప్రకటన చెప్పారు.

వెస్ట్‌మోర్‌లాండ్ త్వరలో బర్తరఫ్?

మిల్‌వాకీ (విస్కాన్సిన్) ఫిబ్రవరి 16

వియత్నాంలో అమెరికన్ సైనికబలగాల అధిపతిగావున్న విలియంవెస్ట్‌మోర్‌లాండ్‌ను తక్షణం సమయానికే ముందుగానే జాన్సన్ బర్తరఫ్ చేస్తారని విస్కాన్సిన్‌నుండి ఎన్నికయిన రిపబ్లికన్ ప్రతినిధి గ్లెన్ డేవిస్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ సమాచారం తనకు అధ్యక్ష భవనంలోని అత్యంత విశ్వసనీయ వర్గాల నుండి అందిందని ఆయన అన్నారు

వియత్నాం యుద్ధం వెస్ట్‌మోర్‌లాండ్‌ను బలిపశువుగా తీసుకొనే సూచనలు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.

వెస్ట్‌మోర్‌లాండ్ స్థానంలో అతనివద్ద ఉన్న సైన్యాధిపతిగావున్న జనరల్ క్రీగిటన్ ఎబ్రామ్ నియమించబడ వచ్చునని ఆయన అన్నారు

విజయనగరం జూట్ కార్మిక సంఘపు నిరసన

ఆయకా జూట్ మిల్లువద్ద

విజయనగరం, ఫిబ్రవరి 16

విజయనగరం ఆయకా జూట్ మిల్లు మేనేజిమెంటు అక్రమాలకు వత్తాసుగా యజమానులకు సలహాలు విస్తూ కార్మిక అశాంతికి భంగకరమైన చర్యలకి తీసుకుంటున్న లేబర్ డిపార్టుమెంటు దర్శనాలకు నిరసనగా మిల్లు గేట

కులతత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించండి

పార్టీ కార్యకర్తలకు చైర్మన్ డాంగే పిలుపు

పాట్నా, ఫిబ్రవరి 15

కులతత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాపిత ఉద్యమాన్ని నిర్వహించవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ ముగింపురోజు సమావేశంలో పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు పార్టీ కార్యకర్తలకు పిలుపిచ్చారు.

కులతత్వం, కులవ్యవస్థ శ్రామిక జీవులు, కార్మికవర్గం కలిసికట్టుగా ముందుకు రావడానికి అడ్డంకిగా తయారయ్యాయని ఆయన చెప్పారు. అభివృద్ధి నిరోధక శక్తులపై సంయుక్త ప్రజా దాడికి కూడా అవి అవరోధంగా వున్నాయన్నారు.

పార్టీ సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్ళాలని, దాని ద్వారా పార్టీ కార్యక్రమం, విధానాలను సక్రమంగా ప్రజలు అర్థం చేసుకోగలరని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు.

పార్టీనిర్మాణ నివేదికను, కార్యక్రమాన్ని మహాసభ ఆమోదించింది.

కౌన్సిల్ సభ్యుల ఆదాయం ఆస్తులపై పరిమితి

జాతీయసమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఆదాయం, ఆస్తులపై పరిమితిని విధించాలని మహాసభ నిర్ణయించింది. పరిమితిని మించిన వాటిని పార్టీ కార్యక్రమాల వినియోగానికై పార్టీకి సమర్పించాలని ఆదేశించింది.

జాతీయ సమితి సభ్యులు శ్రీ మోహిత్ సేన్ ఈ విషయాన్ని పత్రికల వారికి వివరించారు. నేడు ఆమోదించిన నిర్మాణనివేదికకు ఇది సవరణ రూపంలో వచ్చిందని ఆయన చెప్పారు.

"ఈ సవరణ నాయకత్వం నుండిగాక ప్రతినిధుల నుండి వచ్చింది. ఏకగ్రీవంగా ఈ సవరణను ఆమోదించడం పార్టీ నాయకత్వంపై కేడర్ కు విశ్వాసాన్ని సూచిస్తున్నది. ఈ ఓటమికి నాయకత్వం బాధ్యత వహిస్తున్నది" అని శ్రీ మోహిత్ సేన్ చెప్పారు.

101 మంది సభ్యులతో జాతీయ సమితిని మహాసభ నేడు ఎన్నుకున్నది. ఇందులో 23 మంది కొత్తవారు. జాతీయ సమితిలో పీఠార్కు చెందినవారు 10 మంది వున్నారు.

25 మందితో కూడిన కేంద్ర కార్యవర్గాన్ని, చైర్మన్, ప్రధాన కార్యదర్శితో సహా 9 మందితో పార్టీ కార్యవర్గాన్ని జాతీయ సమితి ఎన్నుకుంటుంది.

50 వేలమంది ఇంజనీరింగ్ నిరుద్యోగులు

శ్రీ కె. యల్. రావు వెల్లడి

బెంగుళూరు, ఫిబ్రవరి 15

మనదేశంలో 50000 మంది నిరుద్యోగులైన ఇంజనీరింగ్ పట్టభద్రులున్నారనీ వీరి సంఖ్య వచ్చే 5 సంవత్సరాలలో ఒక లక్షకు పెరుగుతుందని నేడు ఇక్కడ కొత్తగా ఏర్పడిన అఖిల భారత డిప్లొమా ఇంజనీర్ల సదస్సులో కేంద్ర మంత్రి శ్రీ కె.యల్. రావు అన్నారు.

సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించారు. ఇంజనీరింగ్ కళాశాలలో 50 శాతం వరకు సీట్లను తగ్గించాలని వీరు అభిప్రాయపడ్డారు.

ఒక ప్రమాదంలోనే ప్రతి సంవత్సరం కొత్తగా 3700 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలలో చేరుతున్నారని కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలను పారిశ్రామిక శిక్షణ ఇన్‌స్టిట్యూట్‌లుగా మార్చుతామని శ్రీ నిజలింగప్ప అన్నారు.

సోవియట్‌కు భారత్ రైల్వే వ్యాగన్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారత్‌నుండి ప్రతి సంవత్సరం 10000 రైల్వే వ్యాగన్లను కొనేందుకు సోవియట్ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 1975 వరకు అమలులో వుంటుంది.

ఇటీవల సోవియట్ విదేశ వాణిజ్యమంత్రి యం.యస్. పటోలిచెవ్, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్, రైల్వే మంత్రి శ్రీ పూనాచా, కేంద్ర పారిశ్రామిక స్టేట్ మంత్రి శ్రీ కె. రఘునాథరెడ్డి ఇటీవల సమావేశమై ఈ ఒప్పందం పైనంతకాలం చేశారు. ఈ సంవత్సరాంతంలో ఎగుమతులు ప్రారంభమౌతాయి. మన దేశంలోని 16 ఫ్యాక్టరీలు సాలీనా 33 వేల రైల్వే వ్యాగన్లు తయారు చేస్తున్నాయి.

ఆర్థికమాంద్యం వల్ల నిరుపయోగంగా ఉన్న శ్రామిక శక్తిని, ఇంజనీర్ల నైపుణ్యాన్ని ఇందుమూలంగా ఎక్కువ వినియోగించుకొనే అవకాశం ఏర్పడుతోంది.

జెక్, పోలెండు దేశాలు గూడా త్వరలో మనదేశంనుండి రైల్వే వాగన్లు కొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇవేగాక సోవియట్ మనదేశం నుండి జనపనార, పొగాకులు, మామిడిపండ్లరసము దిగుమతి చేసుకునేందుకు నిశ్చయించుకుంది.

లోక్ సభ విశేషాలు

బెంగాల్‌లో మైనారిటీ పాలనను సాగనివ్వరాదు

శ్రీ ఇంద్రజిత్ గుప్త హెచ్చరిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలనను విధించకుండా జాతీయ సర్కారు జరిపించాలని పార్లమెంటులో దిజలు పడుతూ రాష్ట్రంలో మైనారిటీ ప్రభుత్వాన్ని నుస్థిరం చేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా నేడు లోక్‌సభలో కేంద్రాన్ని హెచ్చరించారు.

రాష్ట్రపతి పాలనంగానికి దర్యాప్తాలు తెలిపితీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

ప్రస్తుత ప్రభుత్వాన్ని బెంగాల్ ప్రజలు నిరాకరించి తుపాకీ బూటాలు, భీభత్సకాండ వారి పై జరిపి మార్చలేరు అన్నారు.

రాష్ట్రంలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చివేయడానికి తన ఆధీనంలో వున్న యంత్రాంగాన్నంతటినీ వినియోగిస్తున్నదని శ్రీ గణేష్ ఘోష్ (మార్క్సిస్టు) విమర్శించారు కేంద్ర రాష్ట్ర సంబంధాలు మెరుగు పడటానికి కేంద్రం యొక్క అధికారాలు, విదేశీ సంబంధాలు, దేశ రక్షణ, కమ్యూనికేషన్స్ వరకే పరిమితం కావాలని ఆయన సూచించారు.

భాషా సమస్యపై మద్రాసు ప్రభుత్వం చేసిన తీర్మానం రాష్ట్రాలన్నిటిని దిక్కరించడమేనని, నేటి డి. యం. కె. ప్రభుత్వాన్ని రద్దుచేయాలని సేట్ గోవిందదాస్ (కాంగ్రెస్) చెప్పారు.

తీర్మానంపై చర్చ తిరిగి కేంద్ర ప్రారంభమౌతుంది.

రామకృష్ణ బజాజ్ పై హక్కుల తీర్మానం తిరస్కృతి

బొంబాయికి చెందిన కోటీశ్వరుడు రామకృష్ణ బజాజ్ పై ప్రతిపాదించిన హక్కుల తీర్మానం 80 వ్యతిరేక ఓట్లతో సభ దానిని తిరస్కరించింది.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఉమానాథ్ దీన్ కొన్ని ఆరోపణలుచేస్తూ బజాజ్ స్పీకర్ కు రాసిన లేఖపై ఉమానాథ్ సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

గత సమావేశంలో ఇవేసేవ కార్యకలాపాలపై చర్చ జరిగినప్పుడు బజాజ్ ఇవేసేవకు ఆర్థిక సహాయం చేస్తున్నారని ఉమానాథ్ ఆరోపించారు.

దానిపై ఉమానాథ్ అబద్ధమాడారని బజాజ్ స్పీకర్‌కు లేఖ రాశారు.

తన ప్రకటన బాధ్యతాయుతంగా చేసిందే నని, తీర్మానాన్ని హక్కుల కమిటికి పంపాలని ఉమానాథ్ కోరారు.

తీర్మానాన్ని కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. మార్క్సిస్టు, పి. ఎస్. పి. డి. ఎం, కె. సభ్యులు బలపరిచారు. కాంగ్రెస్ సభ్యులతో పాటు స్వతంత్ర, జనసంఘ సభ్యులు కూడా తీర్మానాన్ని వ్యతిరేకించారు.

ఇంజనీర్ల కోర్కెల పరిశీలన: విద్యామంత్రి వెల్లడి

ఉద్యోగ కల్పనా కేంద్రంలో సహా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోర్కెలు ప్రభుత్వ పరిశీలనలో వున్నవని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

ఉద్యోగ కల్పనా కేంద్రాన్ని నెలకొల్పి ఉద్యోగం లభించేవరకు నెలకు రు 300 చెల్లించాలన్న ఇంజనీర్ల కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తుందా అని శ్రీ హేమదాసనా అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి పై సమాధానం చెప్పారు.

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వ ప్రాధాన్యతను గురించి శ్రీ రామమూర్తి (మార్క్సిస్టు) ప్రతిపాదించిన సవరణ తీర్మానాన్ని జవాబిస్తూ మంత్రి, విద్యార్థులు తమను కలుసుకోవాలని కోరితే అందుకు తాను సిద్ధమేనని చెప్పారు.

బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు

పార్లమెంటుసభ్యులడిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన ఆధారంతో పెట్టి మధ్యంతర ఎన్నికలు జరిపించాలని వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి సంయుక్తంగా నేడు ఒక ప్రకటన సమర్పించారు.

జాతీయత తీర్పుతో నిమిత్తం లేకుండానే అజయ్ ముఖర్జీ ప్రభుత్వాన్ని రద్దు చేసి డాక్టర్ హెచ్.కె. ముఖర్జీ మంత్రి వర్గాన్ని ఏర్పరచాలనే బెంగాల్ రాష్ట్ర గవర్నర్ ధర్మవీర తప్పుడు ధర్మ పరితంగానే బెంగాల్ రాష్ట్ర పరిస్థితి అంతోకనకరంగా వుందని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. అలాంటి తప్పుడు ధర్మకు కేంద్ర ప్రభుత్వం ఇంకా కొనసాగివ్వవద్దని వారు డిమాండ్ చేశారు.

శ్రీయుతులు యం. వి భరతం (కమ్యూనిస్టు) యస్. సి చటర్జీ (స్వతంత్ర) యస్. యం బెనర్జీ (స్వతంత్ర) యస్. సి సామంత (బంగ్లాకాంగ్రెస్) ఎ. పి. చటర్జీ కె పి. కిషన్, రామమూర్తి కె. రమణి (మార్క్సిస్టులు) కె. సుందరం (స్వతంత్ర) కె మనోహరన్ (డి. యం. కె.) ఆధ్వర్యంలో సంతకాలు చేశారు.

శాసనసభ స్పీకర్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 15

ఘోష్ మంత్రి వర్గాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడమే సవ్యమైన మార్గమని బెంగాల్ శాసనసభ స్పీకర్ శ్రీ నిజయకుమార్ బెనర్జీ నేడు పత్రికలవారితో అన్నారు.

అన్ని పక్షాలకు చెందిన రాజకీయ నాయకులను సమావేశపరచి ఎవరికి మెజారిటీ వుంటుందో వారికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించాలని ఆయన అన్నారు.

ఎవరు ముఖ్యమంత్రి అయినా తనకు పట్టింపులేదనీ అజయ్ ముఖర్జీ మంత్రివర్గాన్ని రద్దు చేయటం తప్పుకు పద్ధతులు అవలంబించ బడ్డాయని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 19న తిరిగి రాష్ట్ర శాసన సభ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

బడ్జెటు ప్రవేశ పెట్టిన తర్వాత, మూడు రోజుల విశ్రాంతి అనంతరం ఆంధ్ర వదేశ్ శాసనసభ, శాసనమండలి సమావేశం తిరిగి ఫిబ్రవరి 19న జరుగుతుంది.

ఆరవంపూర్తిగా చర్చించబడిన నేటి బాత్సు సవరణబిల్లుపై ఫిబ్రవరి 19న శాసన సభలో తిరిగి చర్చ జరుగుతుంది. శాసన మండలి భాషా తీర్మానంపై చర్చ జరుపుతుంది. ఫిబ్రవరి 20 నుండి శాసనసభలో బడ్జెటుపై సాధారణ చర్చ ప్రారంభమౌతుంది.

దొంగ బంగారం రవాణా దారులకు 40 లక్షల జరిమానా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

గత సెప్టెంబరు నెలలో 106 దొంగ బంగారు కడ్డీలతో పాలం విమానాశ్రయంలో పట్టుబడిన పి. ఐ. ఎ. సి. విమానాన్ని బంగారంతోసహా జప్తు చేసుకోవలసిందిగా కేంద్ర ఎక్సైజ్ కాలెక్టర్ నేడు ఆదేశించారు.

ఇంతవరకు ఈ కేసుపై ఎక్సైజ్ కలెక్టర్ శ్రీ ఆర్. ప్రసాద్ విధారణ జరిపి విదేశీ మారకపు చట్టాన్ని పి. ఐ. ఎ. సి ఉల్లంఘించిందని పేర్కొన్నారు.

1213 కిలోల గల ఈ బంగారాన్ని రు 25,25000 జరిమానా చెల్లించి యజమాని తీసుకపోవచ్చునని, ఎక్సైజ్ చట్టాల సుదీర్ఘ ఉల్లంఘించినందుకు రు 5 లక్షలు, విమానం విడుదల చేసుకునేందుకు రు 10 లక్షల జరిమానా చెల్లించాలని పి. పి. ఎ. సి కి తెలియజేశారు.

వాణిజ్యమహాసభలో సోషలిస్టు దేశాలు వాకౌట్

ద. వియత్నాం ప్రతినిధి ప్రసంగానికి నిరసనగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

దక్షిణ వియత్నాం ప్రతినిధి ప్రసంగించడానికి ఉపక్రమించగానే ఐ. రా. స వాణిజ్యాభివృద్ధి మహాసభనుంచి సోషలిస్టు దేశాల ప్రతినిధులు టాంజానియా, మరికొన్ని దేశాల ప్రతినిధులు మహాసభనుంచి వాకౌట్ చేశారు.

పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ యుద్ధ విమానాలు

రాజ్యసభలో రక్షణమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

పశ్చిమ జర్మనీ ఇరాన్ నుండి అమెరికా సిఫార్సుపై పాకిస్తాన్ పొందిన వైమానిక బలగాలను అవసరమైతే భర్తీచేసేందుకు తగిన చర్యలను ప్రభుత్వం తీసుకొంటుందని నేడు రాజ్యసభలో రక్షణ మంత్రి శ్రీ స్వరణసింగ్ హామీ యిచ్చారు.

ఇటీవల అమెరికా ప్రభుత్వ అనుమతితో పాకిస్తాన్ ఇరాన్ నుండి నాలుగు సి-130 ట్రాన్స్ రవాణా విమానాలను పొందిందనీ, ఇవి వికాసానికి సైనిక అవసరాలకై ఉపయోగపడతాయనీ ఆయన చెప్పారు.

"మనం సోవియట్‌లతో కూర్చోటం లేదు ఏ ప్రభావాన్నైనా తట్టుకొనటానికి తగిన చర్యలను తీసుకొంటున్నా" మని ఆయన తెలిపారు.

ఇటీవల ఇరాన్ తన పశ్చిమజర్మనీ నుండి పొందిన జెట్ విమానాలను ఆనేకం, పాకిస్తాన్ ఇచ్చిందనీ వాటిని దాడు తేయటం కోసం ఎంచుకున్నామని సాక్షి చెబుతోందనీ శ్రీ స్వరణసింగ్ ఒక సభ్యునికి సమాధానమిస్తూ తెలిపారు.

అమెరికాకు ఇరాన్‌లోఉన్నట్లుగా పాకిస్తాన్‌లో ఉన్న వాటిని పాకిస్తాన్ బలంగానే మనం గమనిస్తామని ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌కు సి.130 విమానాల సరఫరాపై కాంగ్, అమెరికాకు, ఇరాన్‌కు తీవ్రవిరసన తెలిపినట్లయిందని విదేశాంగ స్టేట్ మంత్రి శ్రీ భగత్ తెలిపారు.

బ్రిటన్ బాంబర్ల కొనుగోలు

ఇటీవల భారత్ బ్రిటన్ నుండి హాక్స్-హంటర్ బాంబర్లను (యుద్ధ విమానాలు) కొన్నిటిని కొన్నట్లు రక్షణమంత్రి నేడు రాజ్యసభలో స్పష్టపరిచారు.

శ్రీ మణి సభ్యుడు సమాధానమిస్తూ వాటిగురించి మిగిలిన వివరాలు బహిరంగ పర్చటం పాత్యంకానన్నారు.

ఢిల్లీలో 21 మంది ఉపాధ్యాయుల నిర్బంధం

పార్లమెంటు ముందు ప్రదర్శన సందర్భంగా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14

కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం వేతన స్కేళ్ళను ఇతర సౌకర్యాలను అమలు జరపమంటూ నినదిస్తూ పార్లమెంటు భవనం ముందు, పురాతన నగరాలయముందు ప్రదర్శన జరపటానికి వెళుతున్న రెండుధరాల ఉపాధ్యాయులను నేడు అరెస్టు చేశారు.

ఆ సందర్భంగా మొత్తం 21 మంది ఉపాధ్యాయులు నిర్బంధింపబడ్డారు. ఈ ఆందోళన ప్రారంభించిన నాటినుండీ ఇప్పటివరకు మొత్తం 42 మంది ఉపాధ్యాయులను పోలీసులు నిర్బంధించారు.

కేంద్రంలో సగపట్లు

(1వ పేజీ తరువాయి)

యిచ్చారని ప్రతిపక్ష నాయకులు హోం మంత్రిని కోరారు.

రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేసే దృష్టితో, గవర్నర్ తనకు తోచిన పద్ధతిలో వ్యవహరించవచ్చునని దావన్ అన్నారు.

గవర్నర్‌కు తన యిష్టం వచ్చినట్లు వ్యవహరించే అధికారం లేదని, కొన్ని సూత్రాలకు లోబడి వ్యవహరించాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ప్రతిపక్ష నాయకులు ఈ దిగువ సూచనలను గవర్నర్‌కు యిచ్చారని కోరారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి కాపలసిన పూర్తి మెజారిటీ వున్నపార్టీనే గవర్నరు మంత్రివర్గం ఏర్పాటు చేయాలని కోరారు.

అలా మెజారిటీ లేనప్పుడు కొన్ని గ్రూపులు కలిసి శాసనసభలో ఒకే సంఘటనగా ఏర్పడితే మెజారిటీకున్న సంఘటనకు మంత్రివర్గం ఏర్పాటు చేసే అవకాశం యివ్వాలి.

ఈరెండూ జరక్కపోతే వున్నపార్టీలో పెద్దపార్టీని మంత్రివర్గం ఏర్పాటు చేయమని కోరారు.

శాసనసభలో బలాబలాలు తేల్చుకోవటానికి కాలం ఎప్పుడూ సిద్ధమేనని చంద్రశేఖర్ అన్నారు. ఓటింగ్ జరిగి మెజారిటీ లేదని తేలితే వెంటనే రాజీనామాచేస్తానని చెప్పారు. స్పీకర్ రాష్ట్ర శాసనసభను జరపాలని మరో మంత్రి శ్రీ వ్యాస్ కోరారు.

బెంగాల్ శాసనసభ పార్టీ నేడు సమావేశమయి రాష్ట్ర రాజకీయ పరిస్థితిని సమీక్షించింది. శ్రీ దాస్ గుప్తా అధ్యక్షతన సమావేశం 2 గంటలు పైగా జరిగింది.

కేంద్రం తీసుకొనే వైఖరిపై తమ తదుపరి కార్యక్రమం ఆధారపడి వుంటుందని శ్రీ దాస్ గుప్తా తర్వాత పత్రికలవారితో అన్నారు.

శాసనసభలో గవర్నర్ ప్రసంగించలేదని స్పీకర్ ప్రకటన

తాను, రాష్ట్ర శాసనసభలో అధ్యక్షులు వెంటబెట్టుకొని వెళ్ళండా తమ వెంట రాకుండా ఆకస్మాత్తుగా మరో దారికి వెళ్ళిన గవర్నర్ ఒకవేళ శాసనసభలో ప్రసంగించి వున్నా, ఆయన ప్రసంగించినట్లుగా పరిగణించటానికి వీలులేదని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బెనర్జీ నేడు పునరుద్ఘాటించారు.

ప్రధానమార్గంకుండా సభాభవనంలోకి ప్రవేశించకుండా మొదట చేసిన ఏర్పాట్లను గవర్నర్ ఉల్లంఘించడం ఆశ్చర్యకరమని స్పీకర్ అన్నారు.

భద్రత చర్యల విషయంలో శాసన మండలి అధ్యక్షులు చేసిన సూచనలను తాను యిష్టంలేకపోయినా అమోదించానని, అటువంటప్పుడు గవర్నర్‌ను మరో దారిగుండా తీసుకువెళ్ళాలని అనుకుంటే శాసన మండలి అధ్యక్షులు తనతో చెప్పివుండవలసిందని అన్నారు.

కొంతమంది సభ్యులతో కలిసి, గవర్నర్ మార్గాన్ని మార్చేందుకు శాసనమండలి అధ్యక్షులు ముందే ఎత్తుకం వేసుకున్నట్లు పత్రికా వార్తలనుబట్టి తెలుస్తున్నదని అన్నారు.

శాసనసభను గవర్నర్ విడిచి వెళ్ళిన పద్ధతికూడా అదేవాదికి అనుగుణంగానే వుందనీ శాసనసభలో ప్రసంగించడం అయిపోగానే శాసనసభ స్పీకర్, శాసనమండలి అధ్యక్షులు వెంట వస్తుండగా గవర్నర్ సభ నుండి బయటికి వెళ్ళవలసి వుందని, వచ్చినవారిని తిరిగి వెళ్ళాలని అన్నారు. అలాగాక దొడ్డిదోవన సభాభవనం బయటికిపోయి, ఉద్దేశించినపనేదో రహస్యంగా ప్రజా విముక్తి సంఘటన పైనిషేధాలను బలపరుస్తూ పదర్శనలు సాగించారని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

పాక్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

దౌత్య కార్యాలయం, అమెరికా బ్యాంక్ పై ప్రదర్శనలదాడి; బాష్పవాయు ప్రయోగం

కరాచీ, ఫిబ్రవరి 16

పాకిస్తాన్‌లో విద్యార్థులు అమెరికన్ వ్యతిరేక ప్రదర్శనలు జరుపుతూ నిన్న లాహోర్‌లోని అమెరికన్ బ్యాంకుపై దాడిచేసి ఆ భవనాన్ని ధ్వంసం చేశారు. అమెరికా దౌత్యకార్యాలయంపై రాళ్ళవర్షం కురిపించారు

ఈ ప్రదర్శనలపై పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు. అమెరికా దౌత్య కార్యాలయంపై ఉన్న అమెరికన్ పతాకాన్నికైతం ఈ విద్యార్థి సమూహం దించివేసి పరాభవపరిచారని అధికార సమాచారం తెలుపుతున్నది.

మెయ్యుండికి వైగాగం ఈ విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బెత్తాలప్రయోగం జరపగా 23 మంది గాయపడినట్లు అధికారవార్తలు తెలుపుతున్నాయి. ఈమధ్యన సంవత్సరంలో విద్యార్థులు రాళ్ళవర్షం కురిపించిన పరిణామం అనేక మంది పోలీసులు గాయపడినట్లు అధికార ప్రకటన తెలిపింది.

వియత్నాంలో అమెరికా దుర్మార్గమణను బయిస్తూ ఏర్పాటు చేసిన విందులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును వైతం ప్రయోగించారు. అమెరికా దౌత్య కార్యాలయం, సమాచార కేంద్రం చుట్టూ పోలీసుల బందోబస్తు హెచ్చించబడి ఆ ప్రాంతాలకు ఇతర ప్రాంతంతో చేరుచేయడం జరిగింది.

అమెరికాలో హమ్మాద్ ప్రవక్త జీవిత చరిత్రను ప్రచురించి నందుకు నిరసనగా వైతం ఈ విద్యార్థి ప్రదర్శనలు నినాదాలు చేశారు.

పాకిస్తాన్‌లో గత సంవత్సరం ఏప్రిల్ అంతంలో లాహోర్‌లో ప్రారంభమయిన అమెరికా బ్యాంకు భవనం ఇది ఒక్కటి మాత్రమే.

ఈ బ్యాంకు ఎదుట గల ఒక వాహనపు ప్రదర్శకులు తగులబెట్టి బ్యాంకు భవనంలోని సామాగిని, వస్త్రాలను ధ్వంసం చేశారు

అనేక గంటలపాటు పోరాడి, పోలీసులు చివరకు ఈ ప్రదర్శకులను చెదరగొట్టగలిగారు.

రావల్పిండిలో

మహ్మద్ ప్రవక్త జీవిత సంగతులను ఒక అమెరికా పత్రిక ప్రచురించినందుకు నిరసనగా రావల్పిండిలో విద్యార్థులు పోలీసులతో అమెరికా వ్యతిరేక ప్రదర్శన జరిపారు.

లాహోర్‌లో గత శుక్రవారంనాడు జరిగిన ప్రదర్శనలు పూర్తిగా నియంత్రణలో అమెరికా దుర్మార్గపూరిత పోరాటానికి వ్యతిరేకంగా

భిన్నత్వంలో ఏకత్వం....!

మావో సూక్తిముక్తావళి జాన్సన్ గీతా ప్రవచనం

వాషింగ్టన్, ఫిబ్రవరి 15

చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావో, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ భిన్నత్వంలో ఏకత్వం సాధించారు.

"రెడ్ బుక్" పేరుతో చైనావారు మావోధోరణలను సూక్తిముక్తావళిని ప్రకటిస్తే, అమెరికావారు వైతం అదేరీతిలో చిన్న ఎర్రని పుస్తకంపై మావో చిత్రం పైజాకెట్‌నే ముద్రించి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ బొమ్మగల చిన్న "రెడ్ బుక్"లో జాన్సన్ సూక్తిముక్తావళి ప్రకటించారు.

ఈ జాన్సన్ సూక్తిముక్తావళి ప్రతి ఒకటి సంవత్సరం కాపీలను వాషింగ్టన్‌లో అధ్యక్ష భవనం వైట్‌హౌస్ అధికారులు నిరాకరించి కొంటున్నారు.

గత 15 సంవత్సరాల్లో జాన్సన్ చేసిన ప్రసంగాలు, అధికార పరిధుల నుండి ఈ జాన్సన్ సూక్తిముక్తావళి కూర్చబడింది.

ఈ జాన్సన్ రెడ్ బుక్‌లోని సూక్తుల్లో మచ్చుకు రెండు...

అధ్యక్షుడ్డి చేయడానికి నేను చాలినంత అందాన్నే గాను" అనేది మొదటి సూక్తి.

"మీకున్న ఏకైక అధ్యక్షుడ్డి నేనే నని ఇటీవలి కాలంలో తరచుగా వినవస్తుంది" అనేది చివరి సూక్తి.

బెంగుళూరులో కళాశాలలు బంద్

వైస్‌ఛాన్సలర్ ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 14

హిందీ వ్యతిరేకోద్యమ సందర్భంగా బెంగుళూరు పట్టణంలోని కళాశాలన్నీ నిరవధికంగా మూసివేయబడుతున్నాయని బెంగుళూరు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ వి. కె. గోకక్ నేడు పత్రికలవారికి తెలిపారు.

అక్కడి నుండి ప్రయాణం కాకుండా రాజభవనకు వెళ్ళారని చెప్పారు.

అశుతోష్ ఘోష్‌తో కబీర్ మంతనాలు

పార్లమెంటు సభ్యుడు శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ అశుతోష్ ఘోష్‌తో అరగంటపాటు చర్చలు జరిపారు. శాసనసభను నిరవధికంగా వాయిదా వేసిన స్పీకర్ రూలింగ్‌పట్ల ఉత్పన్నమయిన పరిస్థితిని గురించి వారిరువురు చర్చించినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి పి. సి ఘోష్‌ను కూడా శ్రీ కబీర్ కలుసుకున్నారు. ఇలా వుండగా తిరుగుబాటు కాంగ్రెస్ పి. డి. యస్. శాసన సభ్యులు ఈ రోజు రాత్రి సమావేశమయి తాజా పరిస్థితి గురించి చర్చలు జరిపారు.

ఘోష్ మంత్రివర్గం భవిష్యత్‌పై త్వరలో నిర్ణయం సంభవం

పి. డి. ఎస్. మంత్రివర్గం, అధికారంలో వుంటుందా లేక రాజీనామా చేయబడుతుందా అనే విషయంపై త్వరలోనే నిర్ణయం జరుగుతుందని తెలుస్తోంది.

కాంగ్రెస్ వర్గాల వెబుతున్న కథనం ప్రకారం, వారికి శాసనసభలో 121 మంది సభ్యుల బలం వుంది. పి. డి. ఎఫ్ సభ్యుడు, నామినేటెడ్ సభ్యుడు మరో 18 మంది మంత్రివర్గాన్ని బలపరుస్తున్నారు. అంటే 279 మంది సభ్యులున్న శాసనసభలో కాంగ్రెస్ పి. డి. యస్ మంత్రి వర్గానికి వున్న బలం మొత్తం 139.

మరో ఇద్దరు ముగ్గురు తమలో చేరే అవకాశం వుందని కాంగ్రెసు వారంటున్నారు. అంటే ఒకటి లేక రెండు ఓట్ల మెజారిటీ మంత్రివర్గానికి సభలో వుంటుందని భావిస్తున్నారు. కాని ఇంత స్వల్ప మెజారిటీతో మంత్రివర్గాన్ని కొనసాగించడానికి పి. సి. ఘోష్ యిష్టపడరని అనుకు గనుక రాజీనామా యిస్తే రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలే గత్యంతరమని భావిస్తున్నారు.

ప్రజా ఉద్యమాల్లో విద్యార్థుల పాత్ర

విద్యార్థి నాయకుని వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ఏలూరు నందుగలదని, ప్రజాస్వామ్య రక్షణ దినం సందర్భంగా 14 వ తేదీన ఇక్కడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యర్యాన సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జి. విజయకుమార్ ఎదగిస్తూ బెంగాల్ ఐక్య సంఘటన ప్రమాణాన్ని కూల్చివేయడం అన్యాయమని ప్రజలు ఓటింగ్ ద్వారా పట్టబద్రంగా ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యవిరుద్ధమని చెప్పారు.

పి. సి ఘోష్ మెజారిటీ ప్రభుత్వాన్ని అధికారంలో కొనసాగిస్తున్న సంఘటనకు గవర్నర్ పక్షాన నిరసించారు. గవర్నర్ రాజ్యాంగ విముద్ధపర్యవేక్షణ నిరసనగా బెంగాల్ అంతటా సాగుతున్న ప్రజా పుక్షమాన్ని హర్షిస్తూ వారికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

స్వాతంత్ర్య సముపార్జనకు అనుపు లర్పించిన విద్యార్థులకూ ఈ ప్రజాస్వామ్య రక్షణపోరాటంలో ముందు నిలవాలని, ప్రజాతంత్ర ఉద్యమాల్లో విద్యార్థులంతా చురుకుగా పాల్గొనాలని శ్రీ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.

బెంగుళూరులో ఉద్రేకాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 15

బెంగుళూరు పట్టణంలో నేటి నుండి వారం రోజులపాటు పరిషత్ సమావేశాలు, ఊరేగింపులు, ఆందోళనలను కలిగి ఉండటం నిషేధిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వు చేశారు.

హిందీ వ్యతిరేకోద్యోగమను కొనసాగించాలన్న విద్యార్థుల నిర్ణయం దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించబడ్డాయి.

నేడు హిందీ వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసులు లాఠీచార్జ్, బాష్పవాయు ప్రయోగం జేశారు.

ఈ సందర్భంగా 5 గురు విద్యార్థులతో సహా 7 గురిని పోలీసులు నిర్బంధించారు.

విద్యాసంస్థలు మూసివేయబడి ఉన్నా విద్యార్థులు ఆందోళనను కొనసాగిస్తున్నారు. నేడు వారు నినాదాలు చేస్తూ పురవీధులగుండా ఊరేగింపు జరిపారు.

హిందీ నినాదాలు ప్రదర్శిస్

గవర్నర్ చేసిన రాజ్యాంగ విరుద్ధ చర్య దుష్పలితం

నిన్నటి శాసనసభ ఘటనలపై పలువురి ప్రముఖుల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

రాజ్యాంగ విరుద్ధంగా ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని రాష్ట్ర గవర్నర్ రద్దుచేసిన దుష్పలితమే, నిన్నటి శాసనసభ సంయుక్త సమావేశంలో ఏర్పడిన పరిస్థితికి కారణమని యస్. యస్. పి. నాయకుడు శ్రీ మధులిమాయే మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిర్మయి బసు, ఇండిపెండెంటు పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. పి. పట్టీలు అన్నారు.

బెంగాల్‌లో శాంతియుతంగా రాష్ట్రపతి పాలన ఏర్పాటుచేసి త్వరలో మధ్యంతర ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

బెంగాల్ శాసనసభలో నిన్న జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు తెచ్చేవిగా వున్నాయని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయాళ్‌సింగ్ పి. యస్. పి. నాయకుడు శ్రీ ప్రేమ్‌నాథ్ అన్నారు.

లోక్‌సభనుండి కాంగ్రెసు సభ్యురాలి వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఆంధ్రనుండి ఎన్నికైన కాంగ్రెసు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతం నేడు ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకరుదృష్టినాకర్షించడానికి విషయప్రస్తావం చేస్తే విసురుతెంది సభనుండి వాకౌట్ చేసి వెళ్ళిపోయింది.

తాను వాకౌట్ చేసే సమయం స్పీకర్ దృష్టిని ఆకర్షించడానికి వలమాత్రమేలేని విలబడినప్పటికీ, స్పీకరు గుర్తించలేదని ఆమె అన్నారు.

రిజర్వు బ్యాంకు వడ్డీ రేటు మార్పులేదు

బొంబాయి, ఫిబ్రవరి 15

రిజర్వు బ్యాంకు వడ్డీ రేటులో ఎలాంటి మార్పురాదని సంవత్సరానికి 6 శాతం చొప్పున వుంటుందని నేడిక్కడ విడుదలైన ఒక పత్రికా ప్రకటన పేర్కొన్నది.

రిజర్వు బ్యాంకు వడ్డీ రేటు మారుతుందని ఇటీవల ఊహాగానాలు జరుగుతోందేగాని విషయం పాఠకులకు విదితమే.

వర్గాకిమిరి (ఒరిస్సా)లో జరిగిన బార్ బాస్కెట్‌బాల్ పోటీలలో విజేతలైన పోలాండ్ గార్ ఆర్టిలిస్ట్ టీమ్ (విశాఖపట్నం). ఇట్టు, మధ్య కూర్చున్నవారు శ్రీ కె. వి. అప్పలనాయుడు (కెప్టెన్)

క్రీడారంగం

దునెడిన్ క్రికెట్

భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు నష్టానికి 202 పరుగులు

న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 350 పరుగులు

దునెడిన్, ఫిబ్రవరి 16

ఇక్కడ బారన్, న్యూజిలాండ్ జట్టు మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ రెండవ రోజున నేడు ఆట ముగిసే సమయానికి భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అంతకుముందు న్యూజిలాండ్ 350 పరుగులతో తన మొదటి ఇన్నింగ్స్ పూర్తిచేసింది. నేడు లంచ్ సమయానికి న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 350 పరుగులు చేసింది. ఆ తరువాత మళ్ళీ పరుగులేమీ చేయలేదు. నిన్న ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 248 పరుగులుచేసింది. మూరే 17, పోలింగ్ 143, కాంగ్డన్ 53, పోర్టర్ 20, టైలర్ 4, (నాటవుట్) టేలర్ 7 పరుగులు చేశారు.

భారత్ జట్టులో ఎబాడీ, ఇంజనీర్, అబిద్ అలి, అజిత్ వడేకర్, మూర్తి, జయసింహ, బోర్డే, నాడ్కర్ణి, ప్రసన్న, బేడి దేశాయ్‌లు ఉన్నారు.

న్యూజిలాండ్ జట్టులో సిన్‌క్లయిర్ (కెప్టెన్) మూరే, పోలింగ్, కాంగ్డన్, పోర్టర్, ఇర్విన్, గూయిల్, టేలర్, మోట్జ్, హార్‌ఫోర్డ్, అలాన్‌స్టార్, నాట్లిక్ మెలు ఉన్నారు

సోవియట్ పై జెకోస్లోవేకియా గెలుపు

గ్రెనోబిల్, ఫ్రాన్స్ ఫిబ్రవరి 15

1963 నుండి ఈనాటి దాకా ప్రపంచ, లేక ఒలింపిక్ హాకీ పోటీలలో ఏనాడు అపజయం ఎరుగని సోవియట్ జట్టును నేడిక్కడ జెకోస్లోవేకియా హాకీ జట్టుఓడించింది. స్కోరు 5.4. 3.1. 1.1 1.2.

ఇంటర్ స్కూల్ క్రికెట్

ఆంధ్రా పై మహారాష్ట్ర గెలుపు

తిరువనంతపురం, ఫిబ్రవరి 15

ఇక్కడజరుగుతున్న 4 వ ఇంటర్ స్కూల్ క్రికెట్‌టోర్నమెంటులోనేడు మహారాష్ట్ర జట్టు 4 వికెట్ల తేడాతో ఆంధ్రజట్టును ఓడించింది. స్కోరు. ఆంధ్ర 8 వికెట్లకు 305 పరుగులు. మహారాష్ట్ర 6 వికెట్ల నష్టానికి 303 పరుగులు. (సౌహో 87, కోహిలి 50, తొలాగ్ 102 నాటవుట్)

నిన్న జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ కేరళను 8 వికెట్ల తేడాతో ఓడించింది.

కేరళ 6 వికెట్లకు 166 పరుగులు. గుజరాత్ 2 వికెట్లకు 167 పరుగులు.

ఈ పోటీలు నిన్న ప్రారంభంఅయినాయి.

నిజాం కప్ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

5 వ అఖిలభారత నిజాంగోల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నేడిక్కడ ప్రారంభమైంది.

నేడు జరిగిన మ్యాచ్‌లో రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ 2.0 తేడాతో దక్కన్ డెవలపర్స్‌ను ఓడించింది.

ఆట చాలా నీరసంగా గడిచింది. మొదటి సగంలో 18 వ నిమిషంలో సెంటర్ ఫార్వర్డ్ యాపై మొదటి గోల్ చేయగా రెండవ గోల్‌ను ఎక్స్‌ట్రా రైట్‌హాఫ్ సాధించాడు.

18 వ జాతీయ కుస్తీ పోటీలు

అజ్మీర్, ఫిబ్రవరి 15

మెక్సికో ఒలింపిక్ క్రీడా పోటీలు జరిగే లోగా మరోసారి కుస్తీ పోటీల్లో అత్యున్నత స్థానాన్ని అలంకరించేందుకు రైల్వేస్ జట్టు మధ్య బలాబలాల ప్రదర్శన జరగబోతున్నది.

రేపు ప్రారంభమయ్యే 18 వ జాతీయ కుస్తీ పోటీల్లో 16 రాష్ట్రాలలోను 12 రాష్ట్రాలు సర్వీసెస్ టీమ్ అభ్యర్థులను పంపాయి. లోపల్ గేమ్, ఓరియంటల్ కూడా లాల్ బహదూర్ శాస్త్రి నగర్‌కు వచ్చారు.

ఈ పోటీలను రాజస్థాన్ విద్యాపరిషత్ డిప్యూటీ స్పీకర్ ప్రారంభోత్సవం చేస్తారు. క్రీడాకారులు మార్చి పాస్టును అందంగా జరపడానికి రిహార్సల్స్ చేస్తున్నారు.

జాతీయ చాంపియన్‌లు విజేందర్‌సింగ్, ఉదయచంద్, భీంసింగ్ మాత్రమే పాల్గొంటారు.

పోటీలను ప్రారంభించడానికి రావాల్సిన దారాసింగ్ అనారోగ్యం కలిగివున్నారు.

బాంబే ఎయిర్ లో పాల్గొనటానికి రైల్వేస్ తరపున మాతంగా గ్రేప్‌లర్ ప్రకాష్ వస్తున్నాడు.

ఈ పోటీలు ఫిబ్రవరి 24 న ఎరినమూత్ మౌతాయి. ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా బహుమతి ప్రదానం చేస్తారు.

ఆరో రోజు పోటీలను రాష్ట్రపతి వీక్షించవచ్చునని తెలుస్తోంది

విజయనగరం టెన్నిస్ మేచ్‌లో

డబుల్స్‌లో రుమేనియా గెలుపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయనగరం, ఫిబ్రవరి 15

ఇక్కడ సిటీ క్లబ్‌కోర్టులో జరుగుతున్న ఎగ్జిబిషన్ టెన్నిస్ మేచ్‌లో నేడు డబుల్స్‌లో రుమేనియాకు చెందిన తిరియాక్, నాస్టాసేలు, ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలను క్వార్టర్ ఫైనల్ (6.4..6.1) ఓడించారు.

సింగిల్స్ మేచ్‌లో జైదీప్ ముఖర్జీ యానాస్టాస్టాను 2.6.6 4 6.3తో ఓడించాడు. తిరియాక్ ప్రేమ్‌జిత్‌లాల్ చేతిలో 7.5 తో ఓడిపోయాడు

మరొకమ్యాచ్‌లో ప్రేమ్‌జిత్‌లాల్ నస్టాసేను 6.3 6.1 తోను తిరియాక్, ముఖర్జీని 7.5, 6.1 తోను ఓడించారు. అంతకు ముందుజరిగిన మరొకమ్యాచ్‌లో విజయదశమ్ 6.4 6.4తో గ్యామ్‌పనోత్రాను ఓడించాడు.

విజయవాడలో రైఫిల్ షూటింగ్ పోటీలు

విజయవాడ, ఫిబ్రవరి 16

విజయవాడ రైఫిల్ అసోసియేషన్ 7 వ వార్షికోత్సవాల సందర్భంగా మార్చి 16,17 తేదీలలో విజయవాడలో రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించబడతాయి.

ఈ పోటీల్లో పాల్గొనటానికి అన్నిరైఫిల్ అసోసియేషన్లు సభ్యులుకాలేకోండ్డాలు. ఎ. ఆర్. టి. సి. సభ్యులు, పోలీసులు. ఎన్. సి. సి. కేడెట్లు. ఆఫీసర్లు. రైఫిల్ లైసెన్సు లున్నవారు అందరూ అర్హులు.

దరఖాస్తువారాలకు "సెక్రటరీ, విజయవాడ రైఫిల్ అసోసియేషన్, బాక్స్ క్లబ్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగరం, విజయవాడ.3"కు వ్రాయవచ్చును.

గురుజాడ స్మారక టేబిల్ టెన్నిస్ ఫలితాలు

గుడివాడ ఫిబ్రవరి 16

స్థానిక వి. వి. ఎ. హెచ్ వైద్య కళాశాలవారిచే డాక్టర్ యం. గురుజాడ స్మారక ద్వితీయ అఖిల భారత టేబిల్ టెన్నిస్ టోర్నమెంట్లు ఫిబ్రవరి 10, 11 తేదీలలో జరిగాయి. మొత్తం 35 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. గుడివాడ స్పోర్ట్స్ అండ్ స్టోర్స్ సంఘం అధ్యక్షులు శ్రీ పుదుపోలి తమరావు పోటీల్ని ప్రారంభించారు. పైనల్స్ పోటీలు పరిణామ సింగిల్స్‌లో మధుసూదనరావు (విజయవాడ) 12 - 21. 21-18. 21-18. 7-21. 21-11 లతో రమేష్‌కుమార్ (గుంటూరు)ను ఓడించాడు. డబుల్స్‌లో రమేష్‌కుమార్ అండ్ పార్థసారథి (గుంటూరు) డి. వి. శాస్త్రి అండ్ పార్థసారథి (బందరు) 22-20. 21-13. 21-14 లతో ఓడించారు.

రాష్ట్రస్థాయి టెన్నిస్ రెండవరౌండు

రాజమండ్రి, ఫిబ్రవరి 13

ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ సంఘం కార్యదర్శి రాజానరసింహారావు వీరభద్రరావు చేతిలో 5.7. 3 6 తో ఓడిపోయారు.

హైదరాబాదుకు చెందిన మోహనరావ్ మూడవ రౌండ్ లోకి ప్రవేశించాడు.

మిగిలిన పరిణామాలు:

పురుషుల సింగిల్స్ (రెండవ రౌండ్) వీరభద్రరావు (ఏలూరు) రాజారావనంతరావును 7.5. 6.3 తోనూ, మోహన్‌రావ్ 6.2. 6.3 తో శ్రీనివాసన్ (విజయవాడ)ను, వెంకటేశ్ (హైదరాబాదు) తిరుపతయ్య (రాజమండ్రి)ని 6 0 6.0తోను ఓడించారు.

డబుల్స్‌లో (మొదటిరౌండ్) సురేష్, నరసరాజులు 6.3.6 4.3.0 తో శ్రీనివాసరావు, వెంకటనారాయణలను, రమణమూర్తి (వాకలపుడి) వర్మ, హేమసుందర్ (కాకినాడ)లను 6.4. 6.4 తోను, జగన్నాథరావు, సూర్య నారాయణమూర్తి (నర్సాపూర్)లను శేషగిరి సాంబశివరావు (రాజమండ్రి)ను 6.2 6 1 తోను, వెంకటేశ్, రాజేంద్రనాథ్ మిశ్రాలు 6.3, 6.0 తో సత్యనారాయణ, రామ్మోహన్‌లను ఓడించారు.

జూనియర్ (సింగిల్స్) రమేష్ కుమార్ (శ్రీకాకుళం) 6.1. 6.3తో మాధవప్రసాద్ (పిఠాపురం)ను, సురేష్ (హైదరాబాద్) 6.1, 6.0 తో, సుబ్బారావు (రాజమండ్రి)ను, రవికాంత్ (హైదరాబాద్) 6.0. 6.3 తో ప్రకాశ్‌ను, వెంకటేశ్ 6.0 6.1 తో రాందాదును, ప్రకాష్ (పిఠాపురం) నరసరాజు (పూడవాడాను) 6.1. 6 1 తోను ఓడించారు.

మెక్సికో ఒలింపిక్ క్రీడాకారులకు శిక్షణా శిబిరం

హైదరాబాద్, ఫిబ్రవరి 14

భారత అమేచూర్ అథ్లెటిక్ సమాఖ్య ఆధ్వర్యంలో దాని యొక్క క్రీడాసంస్థానాలు మెక్సికో ఒలింపిక్స్‌లో భారత్ తరపున పాల్గొనటానికి ఎన్నికైన క్రీడాకారులకు శిక్షణాశిబిరాలనునడుపుతాయి

ప్రథమ శిబిరం ఫిబ్రవరి 19 నుండి పాటియాలలో జరుగుతుంది. దాదాపు నెల్లాళ్ళపాటుజరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ క్రీడా సమితి లో పని చేస్తున్న శ్రీ వి. సూర్యనారాయణ అక్కడ శిక్షణ నిర్వహించడానికి ఎన్నికచేయబడ్డాడు.

జెకోస్లోవేకియాలో ప్రపంచ హాకీ పోటీలు

గ్రెనోబిల్ (ఫ్రాన్స్), ఫిబ్రవరి 14

1963 ప్రపంచ హాకీ ఛాంపియన్‌షిప్‌లో గ్రూప్ ఎ పోటీలు జెకోస్లోవేకియాలోని ప్రాగ్‌లో మార్చి 15 నుండి జరుగుతాయని అంతర్జాతీయ హాకీ సమాఖ్య తెలియచేస్తుంది.

గ్రూప్ బి ఛాంపియన్‌షిప్‌పోటీలు బుల్గేరియాలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 9 దాకాను గ్రూప్‌సి పోటీలు ఫిబ్రవరి 24 నుండి స్కోప్జ్‌లోను జరుగుతాయి.

1970 పోటీలో ఎ గ్రూప్ కెనడాలోను బి గ్రూప్ బుఖారెస్ట్ (రుమేనియా) లోను జరుగుతాయి.

1971 పోటీలను దేశంలో జరపాల్సిందని సోవియట్, స్పాన్సర్ హోమ్ దరఖాస్తులు పెట్టారు.

యూరప్ జూనియర్ హాకీపోటీలు ఫిబ్రవరి మార్చిలో వచ్చే క్రిస్టమస్ తరుణంలో జరుగుతాయి.

ఇంగండ్ వెస్టిండీస్ క్రికెట్ 2 వ టెస్టు డ్రా

కింగ్‌స్టన్ (జామాయికా) ఫిబ్రవరి 14

ఇక్కడ ఇంగ్లండ్ వెస్టిండీస్‌జట్లమధ్య జరుగుతున్న 2 వ టెస్ట్ క్రికెట్ పోటీ నేడు ఇంగ్లండ్ ఆడిన 75 నిమిషాలలోను 4 వికెట్లనష్టానికి 47 పరుగులు మాత్రం చేసి మొత్తంమీద ఎలాగైనేం డ్రాచేసింది.

నిన్న ఇంగ్లండ్ 19 పరుగులకే మొదటి 4 వికెట్లను పోగొట్టుకొన్న విషయం పాఠకులకుతెలిసిందే అంటే ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్లనష్టానికి 68 పరుగులు చేసింది.

ఎటి వాలుగు వికెట్లలో మూడింటిని (టిట్మస్‌తోనహా) గిబ్స్ పడగొట్టాడు. అతడి ఫిగర్స్ ఈ విధంగా ఉన్నాయి. 11 ఓవర్లు. 9 మేడిన్‌లు - 5 పరుగులు - 3 వికెట్లు.

అంతిమస్కోరు : ఇంగండ్ : 376. 8 వికెట్లకు 68 పరుగులు. వెస్టిండీస్ : 143 9 వికెట్లకు 391 (డిక్లేర్)

జాతీయ హాకీ క్వార్టర్ ఫైనలిస్టులు

ఉదకమండలం, ఫిబ్రవరి 15

జాతీయ హాకీటోర్నీలో 4 మండలాలలోను 3 మండలాల కార్టర్ ఫైనలిస్టులు నిర్ణయించబడ్డారు. దక్షిణ మండలంలో హైదరాబాదు మైసూరు; ఉత్తర మండలంతో నర్వీసెస్ పంజాబ్, పశ్చిమ మండలంలో బొంబాయి రైల్వేలు.

అమెరికాకు చెందిన అదూరన నృత్య నిపుణులు మ్యూరేలియస్ బృందం ప్రదర్శన లిచ్చే నిమిత్తం హైదరాబాదుకు వచ్చారు.

"ఇంతే మహాపట్టణంలో మీరో ఆదరించకపోతే
వేసేయ్యా బాల్యా,
పుచ్చిపోతాలుచ్చ, శాబర-
అదరించిన డాక్టర్ రమేష్.

SAB

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్సు

ఆడపడుచు

దర్శకత్వం: దిగ్విజయం:
కె. హేమాంబరధరరావు

పూర్ణా

రాయలసీమ లోని ముఖ్య కేంద్రములలో

2 వ వారం

కర్నూలు: సంయుక్త కడప: రాయల్ పార్వతీపురం: వెంకటేశ్వర

పరంగత్: సర్కిల్‌లో ఫిబ్రవరి 15 నుండి విజయవంతంగా నడుస్తోంది!

శతదినోత్సవాలు జరుపుకొని మీ అభిమానం పొందిన చిత్రం!

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులకథ

దర్శకత్వం కీ.శే. సి.పుల్లయ్య | సంగీతం ఘంటసాల | పాటలు: తాటిసుబ్బారావు

కోస్తా-ఆంధ్ర ముఖ్య కేంద్రాలలో యారలాం విడుదల! | వూర్ణా పిక్చర్స్

గుర్తుంచుకోండి. మంచి వస్తువుకు ధర ఎక్కువ.

Edison

ఎలక్ట్రికల్ అప్లయన్సు.
చిరకాలం నమ్మకం
గని చేయునవి

Edison

Mfgr SOLAR ELECTRIC TRADING CO.
11, KHORSHED BUILDING, 161 A. M. ROAD, BOMBAY-1.

సోల్ రిప్రజెంటేటివ్‌లు ఆనంద్ ఏజెన్సీస్
పి. 1/29 పట్టాభిపురం, గుంటూరు.1

వసంత ఋతువులో పాదాల శోభకు కొన్ని సూచనలు

వసంతంలో మీ పాదాలు గోరోజిలా పుష్పించి కొన్ని సూచనలు ... ఈ రాలా కాలంలో, చెప్పులు మీద తొడిగి నడిస్తే హాయిగా వుండేలా తయారు చేసారు. చేతలోని చెప్పు, ముచ్చటైన స్టైల్సు చూస్తేనే రాలా పడుపాయంగా, హుందాగా వుండాలని డిజైన్ చేసారనిపిస్తుంది. పైమడిపించే మెత్తని పై భాగం. జారుడుపని మెత్తని సోల్ తనది. పడుతున్నట్టే అనిపించదు....మంచి స్టైల్సులో, కంటికింపైన రకరకాల రంగుల్లో మీ ప్రియమైన రాలా షోరూంలో దొరుకుతున్నాయి. ఇవి వాడిలోని కొని స్టైల్సు. దయచేయండి. ఓ జత తొడిగి చూడండి.

Bata

అదనం 10.50

వస్తువి 12.50

రూపాయి 16.95

ప్రిన్సెస్ 7.95

ఏర్‌జూల్ 17.95

వేలం ప్రకటన

విశాఖపట్నం, అనకాపల్లి తాలూకా, మురపాక గ్రామపంచాయతీ ఆఫీసు ఆవరణలో ది. 24.2.63 మధ్యాహ్నం 2 గంటలకు ఈ యొక్క దిగువ తెల్పిన వాటియందు 1963-69 వ సంవత్సరమునకు దురుసుము, ఫీజులు వసూలు చేయుటకు హక్కులను ఈ వందాయతీ కార్యనిర్వాహకోద్యోగిచేగాని, వారిచే అనుమతి పొందినవారిచేగాని బహిరంగ వేలము చేయబడును. సదరు పాటలో పాల్గొనదలచినవారు అయా పాటల తెదుపుగా చూపబడిన ధరావతు పైకము తెల్పిం పాల్గొనవలెను. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	పాట వివరము	కట్టవలసిన ధరావతు పైకము
1.	1963-69 వ. సంలో రోజువారీ. దారపు వంతలలో ఫీజులు వసూలు చేయుటకే హక్కులు	రూ. 10/.
2.	1963-67 వ. సంలో గుడ్డాం పన్ను (కొత్తస్థాంపు ఫీజు) వసూలు చేయుటకే హక్కులు	రూ. 10/.

ఏ. సూర్యారావు,
కార్యనిర్వాహకోద్యోగి.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

తేకు, మద్ది వగైరా కలప వేలము నోటీసు

ఈ క్రింద సూచించిన కలప శ్రీ భద్రాచలం నాస్తు డివిజను పారెస్టు ఆఫీసు వారిచేగాని, వారి అనుమతిపొందిన వారిచేగాని భద్రాచలం పారెస్టు అమ్మకం డిపో నందు ది 23—2—63 ఉదయం 11 గంటలకు చెర్ల పారెస్టు అమ్మకపు డిపో నందు ది 24—2—63 ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

వరుస నెంబరు	డిపో	జాతి	కర్రలు	ఘ. మీ.
1.	పారెస్టు అమ్మకపు డిపో, భద్రాచలం	తేకు	4,053	346
		మామూలు జాతి	709	93
2.	పారెస్టు అమ్మకపు డిపో, చెర్ల	తేకు	170	21
		మామూలు జాతి	339	56
		మొత్తం	5,271	516

వేలపు పూర్తి నిబంధనలను భద్రాచలం నాస్తు డివిజన్ పారెస్టు ఆఫీసు వారి నుండిగాని, భద్రాచలం డిపో రేంజి ఆఫీసు వారి నుండిగాని, చెర్ల రేంజి ఆఫీసు వారినుండిగాని పొందవచ్చును.

(సం.) యస్. చంద్రపాల్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
భద్రాచలంనాస్తు.

చిన్నపిల్లల పుస్తకాలు

1	తిమూరు అతనిదళం		పేజీలు 88	రూ. 1.30
2.	బొమ్మల కథలు	ఎ. రాడ్‌లావ్	48	0.90
3.	మక్ గెక్ అన్నదమ్ములు	ఆర్గా గ్రైడర్	50	1.50
4	చిన్నారి కోడిపుంజు - బంగారి మేని గౌను	ఆ. వి. టాల్‌స్టాయ్	22	0.50
5.	ఇదేం పిట్ట?	వి. మతీయేవ్	28	0.55
6.	వేర్వేరు చక్రాలు	"	16	0-35
7	ఎవరు మ్యావ్ అన్నారు?	"	16	0.30
8.	మూడు ఎలుగులు	లియో టాల్‌స్టాయ్	24	0.50
9	మాయగుర్రం - మేటిగుర్రం	యం. దాలబోవ్	20	0-50
10	ఏడురంగుల పువ్వు	వి. కటాయేవ్	24	0.55

పోస్టేజి అదనం వ్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్

ADMARK

విశాలాంధ్ర విశాల సమితి తరపు ఎడిటర్ (ఇంచార్జ్, అండ్ పబ్లిషర్ కొట్టగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: ఏటూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ-1.